



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 101 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 03 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని

# రైతులందరికీ కానుక...

## కీలక ప్రకటన చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలోని రైతులకు అలర్ట్. నేటి నుంచి ప్రభుత్వం కొత్త పాసు పుస్తకాలను పంపిణీ చేస్తోంది. రైతులకు ఉచితంగా వీటిని ఇంటి వద్దనే అందిస్తున్నారు. రైతులందరూ వీటిని తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వ రాజముద్రతో ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయి. ఏపీలో జనవరి 2 తేదీ నుంచి రైతులకు కొత్త పట్టదారు పాపు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈ నెల 9వ తేదీ వరకు వీటిని రాష్ట్రంలోని రైతులందరికీ అందించనుంది. ఆలోపు పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా వెళ్లాయి. ప్రభుత్వ రాజముద్రతో కూడిన ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులందరికీ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. జనవరి 2వ తేదీన రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వీటిని తీసుకోవాలంటే రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. సిబ్బంది నేరుగా ఇంటింటికి తిరిగి రైతులకు అందిస్తున్నారు.

**ప్రభుత్వ రాజముద్రతో..**

ఈ కార్యక్రమంపై శుక్రవారం సచివాయలంలో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ఎలా జరుగుతుందనే దానిపై మంత్రులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అనేవి రైతులకు ఇస్తున్న న్యూ ఇయర్ కానుక అని అన్నారు. ఎన్నికల సమయంలో కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని, ఆ హామీని ఇప్పుడు నెరవేర్చుకున్నట్లు తెలిపారు. రీ సర్వేలో తప్పులు సరిదిద్దిన తర్వాత కొత్త పాసు పుస్తకాలు అందించినట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సీఎం ఫోటోను ముద్రించి ఇచ్చిందని, తాము ప్రభుత్వ రాజముద్రతో మాత్రమే కొత్త వాటిని ఇచ్చినట్లు చెప్పారు.

**22 లక్షలు పుస్తకాలు పంపిణీ**

రీ సర్వే పూర్తైన గ్రామాల్లోని మిగతా .. 2లో..

# మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగత విభేదాలు..

### అందుకే భారత్‌కు దూరం..



**విశ్వం వాయిస్ న్యూస్ :** రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. భారత్‌తో అనుసరిస్తున్న విధానాలను అమెరికా కాంగ్రెస్ సభ్యుడు సుహాస్ సుబ్రమణ్యం తప్పుబట్టారు. ట్రంప్ తన చర్యలతో భారత్– అమెరికాల మధ్య సంబంధాలను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. ఇది ఇరుదేశాల ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. డెమోక్రటిక్ నేత సుబ్రమణ్యం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలుచేశారు. 'ట్రంప్ తన తొలివిడత పాలనలో తీసుకున్న చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఇప్పుడు వ్యవహరిస్తున్నారు. తొలిసారి అధ్యక్షుడిగా మిగతా .. 2లో..

### ఆర్వోబీకి రాష్ట్ర ప్రభుత్వం

# నిధులు ఇవ్వలేదనడం సరికాదు

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని శంకర్ విలాస్ సమీపంలో నిర్మిస్తోన్న ఆర్వోబీని 2027 జులై నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు. ఆర్వోబీ పనుల్ని ప్రజా ప్రతి నిధులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనుకున్న లక్ష్యం మేరకు వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్దేశిత తేది లోపు మిగతా .. 2లో..

### మూసీలో ఏడాదంతా

# నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు : సీఎం రేవంత్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నిజాంలు నిర్మిం చిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడారు.చ "గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం మిగతా .. 2లో..

### ఈవీఎంలకు జైకొట్టిన

# కర్ణాటక ప్రజలు..

## రాహుల్‌పై భాజపా సెటైర్లు

**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ అనుమానాలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ (కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ) గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా మిగతా .. 2లో..

# కోనసీమ జిల్లా కలెక్టర్‌కు తప్పిన ప్రమాదం



**కోనసీమ,విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు ప్రమాదం తప్పింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆత్రేయపురం మండలం పులిదిండిలో పడవ పోటీల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ట్రయర్ రన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన అదుపుతప్పి కాలువలో పడిపోయారు. వెంటనే అక్కడున్న స్విమ్మర్లు ఆయనను రక్షించి వేరే పడవలోకి ఎక్కించారు. దీంతో అంతా ఊపరి పీల్చుకున్నారు.

### నేడు కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### టి.టి.డి. నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు శంకుస్థాపన



**విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం దర్శించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం సమకూర్చే నిధులతో నిర్మించనున్న భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య ఈ కార్యక్రమాలు ఉంటాయి. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని పవన్ కళ్యాణ్ ఇలవేల్పుగా భక్తితో కొలుస్తారు. ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత కొండగట్టు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులతో మాట్లాడినప్పుడు కొండగట్టు క్షేత్రానికి సుదూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులు ద ృష్టికి వచ్చాయి. దీక్ష విరమణ మండపం, విశ్రాంతి గదులతో కూడిన సత్రం అవసరమని అధికారులు, అర్చకులు కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టి.టి.డి. సహకారంతో కొండగట్టు క్షేత్రంలో వీటి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. పవన్ కళ్యాణ్ ఈ విషయమై టి.టి.డి. ఛైర్మన్ బి.ఆర్.నాయుడుతో చర్చించారు. టి.టి.డి. బోర్డు రూ.35.19 కోట్లు మంజూరుకు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపడతారు. ఒకేసారి మిగతా .. 2లో..

### మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో

# పది రోజుల పాటు ఖాదీ ఎగ్జిబిషన్

## ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎస్.గ్రీప్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఖాదీ పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, గ్రామీణ కళాకారుల జీవనోపాధి ప్రోత్సహించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేలా ఖాదీ మహెూత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా. ఎస్. గ్రీప్ తెలిపారు. స్థానిక పడమట రామినేని వారి వీధిలోని ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ ఖాదీ మహెూత్సవం నిర్వహణపై మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎస్. గ్రీప్ మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఈజీపి ఖాదీ మార్కెటింగ్ రాష్ట్రస్థాయి సంయుక్త మార్కెటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను 3 తేదీ శనివారం సాయంత్రం 5:00 గంటలకు స్థానిక పంట కాలువ రోడ్డులోని మేరీ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రదర్శనను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావులు ప్రారంభిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, కేవీఐబీ సీఈవో కట్టా సింహాచలం, పరిశ్రమల శాఖ సంచాలకులు శుభం బన్సల్, మిగతా .. 2లో..

# 'పుతిన్ ప్యాలెస్'.. ఈ నివాసం ఎప్పటికీ రహస్యమే..

**విశ్వం వాయిస్ న్యూస్ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ నివాసంపై ఇటీవల ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై మాస్కో చేస్తోన్న ఆరోపణలను కీవ్ ఖండించింది. ఈ పరిణామాలతో పుతిన్ వ్యక్తిగత భద్రత, ఆయన అధికారిక నివాసాలపై చర్చ మొదలైంది. రష్యా అధ్యక్షుడికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నివాసాలు, ప్రైవేటు ఎస్టేట్‌లు ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. మరి వాటిల్లో ఏయే సౌకర్యాలు, ఎలాంటి భద్రత ఉందో తెలుసా..?

**ది క్రెమ్లిన్..**

ఇది మాస్కోలో ఉన్న రష్యా అధ్యక్షుడి రాజ్యాంగబద్ధ అధికారిక భవనం. ఇక్కడే పుతిన్ వివిధ దేశాధినేతలకు ఆతిథ్యమిస్తారు. అనేక కీలక సమావేశాలకు ఇది వేదికగా ఉంటుంది. అయితే, చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే పుతిన్ ఇక్కడ ఒక రాత్రి మొత్తం బస చేస్తారని సమాచారం.



**నోవో–ఒగర్యోవో..**

మాస్కోకు పశ్చిమాన ఉన్న ఒడింత్సోవ్‌స్కీ జిల్లాలో ఉంది భవనం. ఇది శివారు ప్రాంతంలో అధ్యక్షుడికి అధికారికంగా కేటాయించిన నివాసం. పుతిన్ రోజువారీ పాలనా వ్యవహారాలు ఇక్కడినుంచే చూస్తారని మిగతా .. 2లో..

# అమెరికా గ్రీన్ కార్డ్

### ఇక కేవలం పెళ్లి చేసుకుంటే సరిపోదు.. కలిసి ఉండాల్సిందే!




**విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రీన్ కార్డ్' పొందడం ఇప్పుడు మరింత కష్టంగా మారింది. గతంలో అమెరికన్ పౌరులను వివాహం చేసుకోవడం ద్వారా సులభంగా గ్రీన్ కార్డ్ పొందే అవకాశం ఉండేది. అయితే, ప్రస్తుత డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో ఈ నిబంధనలను కఠినతరం చేశారు. కేవలం కాగితాల మీద పెళ్లి జరిగితే సరిపోదని, భార్యాభర్తలు ఇద్దరూ ఒకే ఇంట్లో నివసిస్తేనే గ్రీన్ కార్డ్ దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రముఖ ఇమ్మిగ్రేషన్ న్యాయవాది బ్రాడ్ బెర్న్‌స్టెయిన్ ఈ మార్పులపై స్పందిస్తూ "మీరు కేవలం బంధంలో ఉన్నంత మాత్రాన గ్రీన్ కార్డ్ రాదు, కలిసి నివసిస్తేనే వస్తుంది" అని తెలిపారు. ఉద్యోగం, చదువు లేదా ఇతర వ్యక్తిగత కారణాలతో దంపతులు వేర్వేరు ఇళ్లలో నివసిస్తే అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం ఆ దరఖాస్తులను తిరస్కరించే అవకాశం ఉంది. కేవలం ఇమ్మిగ్రేషన్ ప్రయోజనాల కోసమే పెళ్లి చేసుకున్నారా? అనే కోణంలో అధికారులు లోతైన విచారణ జరుపుతున్నారు. ఇటీవల అమెరికాలో జరిగిన కొన్ని హింసాత్మక ఘటనల్లో గ్రీన్ కార్డ్ హెూల్డర్ల ప్రమేయం ఉండటంతో ట్రంప్ ప్రభుత్వం కీలక నిర?యాలు తీసుకుంది. గతంలో 'ఆందోళనకర దేశాలు'గా గుర్తించిన 19 దేశాలకు చెందిన శాశ్వత నివాసితుల గ్రీన్ కార్డ్‌లను సమగ్రంగా సమీక్షించాలని అధ్యక్షుడు ఆదేశించారు. దీనితో పాటు, గ్రీన్ కార్డ్ దరఖాస్తుదారుల పని అనుమతి కాలాన్ని 18 నెలలకు కుదించారు. ఇప్పటికే ఏటా 50 వేల మందికి వీసాలు ఇచ్చే 'డివర్సిటీ వీసా లాటరీ' ప్రోగ్రామ్‌ను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. దంపతులు ఒకే చిరునామాలో ఉన్నారా? లేదా? అనే మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# ఏపీలోని రైతులందరికీ కానుక..

రైతులకు కూడా కొత్త పాసు పుస్తకాలు అందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 22 లక్షల పాసు పుస్తకాలను రీ సర్వే పూర్తైన గ్రామాల్లో రైతులకు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్త పాసు పుస్తకాలను చూసి రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగత విభేదాలు..

ఉన్నప్పుడు భారత ప్రధాని మోదీ తో సంబంధాలను బలోపేతం చేశారు. ఇప్పుడు మోదీతో ఆయనకు వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లుగా కన్పిస్తోంది. దానివల్ల చాలా ఏళ్లుగా బలంగా ఉన్న ఇరుదేశాల సంబంధాలను ఆయన చెడగొట్టుకుంటున్నారు. ఇది ఇరుదేశాలకు మంచిది కాదు' అని ఆయన అన్నారు. భారత్ తో సంబంధాలను బలోపేతం చేసుకోవడం అమెరికాకు చాలా ముఖ్యమని, ముఖ్యంగా చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి ఇది సాయపడుతోందన్నారు. ట్రంప్ విధించిన సుంకాలు ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలను తీవ్రంగా దెబ్బతీశాయని సుబ్రమణ్యం అభిప్రాయపడ్డారు. అమెరికా కాంగ్రెస్‌లో ఉభయపక్షాలు భారత్‌తో సంబంధాలకు కట్టుబడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విదేశాంగ విధానం దెబ్బతిందని.. ఇది తనను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. అన్ని యుద్ధాలను ముగిస్తామంటూ ట్రంప్ అధికారంలోకి వచ్చారని.. కానీ దానికి పూర్తి విరుద్ధంగా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

### ఆర్వోబీకి రాష్ట్ర ప్రభుత్వం

# నిధులు ఇవ్వలేదనడం సరికాదు

పూర్తి కాకపోతేఅప్పుడు నిలదీయాలని ప్రజలకు సూచించారు. అరండల్ పేటలోని దుకాణాల వారు మరో రెండు నెలలు వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఇస్తూ.. ఇప్పుడు జీజీహెచ్ వైపు పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్వోబీకి నిధులు ఇవ్వలేదన్న ఆరోపణల్ని ఖండించారు. రైల్వేట్రాక్‌పై ఉన్న పాత వంతెన తొలగింపు పనులు రెండు వారాల్లో ప్రారంభిస్తామని చెప్పారు. ఆర్వోబీ విషయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గల్లా మాధవి మండిపడ్డారు. అఖిలపక్షం నిర్వహించాలన్న అంబటి డిమాండ్‌పై స్పందిస్తూ వైకాపాకి 11 సీట్లు ఎందుకు వచ్చాయో అఖిలపక్షం నిర్వహిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఎన్నో అడ్డంకులు ఉన్నా వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయని, వైకాపా నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

### మూసీలో ఏడాదంతా

# నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు : సీఎం రేవంత్

చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉంది. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నాం. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదు" అని రేవంత్ వివరించారు.

సభ ముందుకు పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లు

పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు. మోటార్ వాహనాల చట్ట సవరణ బిల్లును కూడా సభ ముందుకు ఆయన తీసుకొచ్చారు. మరో మంత్రి దామోదర రాజనర్సింహ.. తెలంగాణ ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు.

### ఈవీఎంలకు జైకొట్టిన

# కర్ణాటక ప్రజలు..

విడుదల చేసింది. దీని ప్రకారం.. ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు.

ఇది కాంగ్రెస్‌కు చెంపపెట్టు: భాజపా

ఈ సర్వే ఫలితాలపై కరా?టక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం. రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లాలనుకుంటున్నారు" అని భాజపా నేత మండిపడ్డారు.

# పది రోజుల పాటు ఖాదీ ఎగ్జిబిషన్

ఎస్ఎల్బీసీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస దాస్యం, తదితరులు పాల్గొననున్నారన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులచే 100 కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శనలో ఖాదీ వస్త్రాలు, చేతివృత్తుల వారి నైపుణ్యంతో తయారైన విభిన్న రకాల ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామీణ కళాకారులను ప్రోత్సహించేందుకు నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, కొనుగోలు చేసి చేతివృత్తుల వారికి, హస్తకళాకారులకు చేయూతనందించాల్సిగా కె.వి.ఐ.సి సంచాలకులు డా. ఎస్ గ్రీప్ తెలియజేశారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ సహాయ సంచాలకుల ఆర్.ఎల్. ఎన్. మూర్తి మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద తయారైన ఉత్పత్తులకు ఈ ఎగ్జిబిషన్ లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తయారీదారులు, కళాకారుల ప్రతిభను చాటేందుకు ఈ వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొందూరు ఖాదీ, ధర్మవరం సిల్క్, కలంకారీ ప్రింటింగ్, చెక్క బొమ్మలు, చేతితో తయారు చేసిన వైవిధ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని, వాటిని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు ఆర్.ఎల్. ఎన్. మూర్తి తెలియజేశారు.

# 'పుతిన్ ప్యాలెస్'.. ఈ నివాసం ఎప్పటికీ రహస్యమే..

అంచనా. అత్యున్నత స్థాయి సమావేశాలు, సీనియర్ అధికారులతో వీడియో కానారేన్స్‌లు వంటివి ఈ నివాసం నుంచే నిర్వహిస్తారట. ఈ సైట్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత, ఎయిర్ సెక్యూరిటీ పెరీమీటర్ వంటివి ఉంటాయి.

**వల్దాయ్ ఎస్టేట్.. నోవ్‌గొరోడ్**

నోవ్‌గొరోడ్ గ్రామీణ ప్రాంతంలో వల్దాయ్ సరస్సును ఆనుకుని ఉన్న విలాసవంతమైన ప్యాలెస్ ఇది. ఇక్కడ నిరంతరం కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని సమాచారం. దీన్ని 'ఆబ్జెక్ట్ 201' అనే కోడ్ నేమ్‌తో పిలుస్తారు. మొత్తం 250 హెక్టార్లలో విస్తరించి ఉంటుంది. ఈ ఎస్టేట్ చుట్టూ అధునాతన గగనతల రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు శాటిలైట్ చిత్రాలతో వెల్లడైంది. ఇటీవల ఈ నివాసం పైనే ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించినట్లు మాస్కో ఆరోపించింది. మొత్తం 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ఆ దేశం ప్రయోగించినట్లు రష్యా విదేశాంగ శాఖ మంత్రి లవ్రోవ్ తెలిపారు. అయితే అన్నింటినీ నిర్వీర్యం చేశామని, ఇంటికి ఎటువంటి నష్టం కలగలేదని ఆయన వెల్లడించారు.ఇందులో మొత్తం 80 భవనాలు ఉన్నాయి. ప్రధానమైన నాలుగంతస్తుల ప్యాలెస్‌ను 3,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో మినీ కాసినో, వీఐపీ రెస్టరంట్, సినిమా రూమ్, గోల్ఫ్ ఏరియా తదితర సదుపాయాలు ఉంటాయి.

**బోచరోవ్ రుచేయ్..**

సోచిలోని క్రాస్‌నోడార్ క్రాయ్‌లో ఉండే ఈ నివాసాన్ని అధ్యక్షుడి వేసవి విడిదిగా పేర్కొంటారు. సాధారణంగా పుతిన్ ఇక్కడికి విశ్రాంతి తీసుకునేందుకు వస్తారని సమాచారం. అయితే, గత కొంతకాలంగా ఈ నివాసానికి డ్రోన్ ముప్పు ఉన్నట్లు నిఘా వర్గాల అంచనాలతో అధ్యక్షుడు ఇక్కడికి రావడం తగ్గించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.

**ఈ నివాసాలు ఎప్పటికీ రహస్యమే..**

పైన చెప్పినవన్నీ అధికారిక నివాసాలే. అయితే, పుతిన్‌కు కొన్ని రహస్య ప్రాంతాల్లోనూ అనధికారిక భవనాలు ఉన్నట్లు సమాచారం. అందులో ఒకటి గెలెండ్‌జిక్‌లోని 'పుతిన్ ప్యాలెస్'. దీని గురించి 2021లో తొలిసారి బయటికొచ్చింది. నల్ల సముద్రతీరంలో ఉండే ఈ విశాల ప్రాంగణం చుట్టూ భారీ భద్రత ఉంటుందని సమాచారం. దీన్ని పుతిన్ తన వ్యక్తిగత అవసరాలు, షెల్ కంపెనీ నెట్‌వర్క్ కోసం వినియోగిస్తున్నట్లు గతంలో కొన్ని అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. ఈ ప్యాలెస్ నిర్మాణం కోసం ఏకంగా ఒక బిలియన్ డాలర్లను ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. రష్యాలో అత్యంత ఖరీదైన ప్రైవేటు నివాసాల్లో ఇదొకటని దర్యాప్తు సంస్థలు తెలిపాయి. అయితే, ఇది పుతిన్ నివాసం కాదని క్రెమ్లిన్ పలుమార్లు వెల్లడించినప్పటికీ.. దీని చుట్టూ ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ భద్రత ఉన్నట్లు పేర్కొన్నాయి. దీన్ని నో-ఫ్లై జోన్‌గానూ రష్యా ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. ఇక, రష్యా ఆక్రమిత క్రిమియాలోని కేప్ అయాలో కూడా పుతిన్‌కు ఒక రహస్య లగ్జరీ ప్యాలెస్ ఉన్నట్లు రష్యా యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఎఫ్‌బీకే ఇటీవల గుర్తించింది. 127 మిలియన్ డాలర్లతో దీన్ని నిర్మించినట్లు తెలిపింది. ఇవేగాక, బంకర్లు, కాటేజ్‌లతో కూడిన ఓ రహస్య భద్రతా నెట్‌వర్క్ కూడా ఉందట. అత్యవసర సమయాల్లో పుతిన్‌ను తరలించేందుకు దట్టమైన అడవి మధ్యలో కాటేజ్‌లు, భూగర్భ బంకర్లు, సొరంగ మార్గాలను కూడా రష్యా నిర్మించినట్లు సమాచారం.

### నేడు కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపం నిర్మించనున్నారు. శనివారం నిర్వహించే కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు గారు, ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ ఎన్ శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నారు.

**జనసేన కార్యకర్తలతో సమావేశం**

ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితోనూ సమావేశం అవుతారు. కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో ఈ సమావేశాలు ఏర్పాటు చేశారు.

# అమెరికా గ్రీన్ కార్డ్

అంశంపైనే కాకుండా, వారి మధ్య ఉన్న బంధం ఎంతవరకు నిజాయతీతో కూడుకున్నదనేది కూడా అధికారులు అంచనా వేస్తారు. ఇంటి తలుపు తట్టి మరీ విచారణ చేసే అవకాశాలు ఉన్నాయని, కాబట్టి విడిగా ఉండే దంపతులు దరఖాస్తు చేసే ముందే న్యాయ సలహా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కాలానికి కామా లేదు.. ప్రేమా లేదు..!



కాలం అనంతరం. అనిర్వచనీయం. రూపం లేనిది పరుగు తప్ప మరొకటిది తెలియనిది. ఆ కాల ప్రవాహంలో మాన జీవితం అతి చిన్న అల కూడా కాదు, కాలానికి ముందూ వెనకా చూస్తే అంతూ పొంతూ లేదు. అలాంటి కాలాన్ని కొలిచే పని చేసినా గుడికి వెళ్ళి కొలవాలని చూసినా అంతకంటే మూర?త్వం లేదు. కాలం ఎవరి కోసం ఆగదు, తన పని తాను చేసుకుంటూ పోతుంది. ఆదీ అంతం లేని కాల గమనంలో మనిషి చాలా అల్ప జీవి అని చెప్పాలి. అలాంటి మనిషి తన ఆలోచనలతో కాలానికి రూపం వెతుక్కునే ప్రయత్నం చేస్తున్నాడు. కాలాన్ని కట్టిపడేయాలని ఆరాటపడుతున్నాడు. క్యాలెండర్ గా మార్చి ఏర్చి కూర్చి గోడకు తగిలించి తన చుట్టూ తిప్పుకోవాలని చూస్తున్నాడు. కానీ అది జరిగే పనేనా అంటే జవాబు అందరికీ తెలిసిందే.

**కాలాన్ని నమ్ముకుంటూ :**

ముందే చెప్పినట్లుగా కాలాన్ని నమ్ముకుంటూ సాగే మనిషి ఎపుడూ ఎక్కడా బాగుపడినట్లుగా చరిత్రలో లేదు. అసలు కాలాన్ని నమ్ముకోమని ఎవరు చెప్పారో కానీ మనిషి ఆ వైపే చూస్తూ బతకడం అలవాటు చేసుకున్నాడు. కాలం కలిసి రావడం లేదని తన నిస్సహాయతకు చేతకాని తనానికి పేర్లు పెట్టుకుని నెట్టుకుని రావాలని కూడా చూస్తున్నాడు. కాలం ఊసు అసలు ఎందుకు, నీ పని నీవు చేయి ఫలితం అదే వస్తుంది. నీ జీవితం ఎంతకాలం అంతవరకూ నీవు ఈ జీవితంలో ఏదో ఒకటి సాధించాలని భావించడమే ఉత్తమమైన లక్షణం. అలా కాకుండా కాలమే తనను ఏదో చేస్తుందని నమ్మిన వాడు మాత్రం ఆ కాల ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్నట్లే లెక్క.

**అన్నింటికీ అతీతం :** మంచి కాలం చెడ్డ కాలం అనేది అసలు ఉండదు, కాలం ఎపుడూ కాలమే. దానికి ఒకరి మీద అపేక్ష కానీ మరొకరి మీద వివక్ష కానీ ఉండదు, ఇక్కడ మరో విషయం కూడా చెప్పుకోవాలి. మనిషి ఎలా ఉండాలి అంటే అచ్చం కాలం లాగా అని. ఎందుకంటే దానికి ఏ పట్టింపు లేదు, విరామం లేదు, విసుగు లేదు, తన పని తాను చేసుకుంటూ పోతుంది. పైగా వెనక చూపే లేదు, ఎపుడూ ముందుకే చూస్తూ వడివడిగా సాగిపోతుంది. అలాంటి కాలానికి రంగు రుచి వాసన ఉంటాయనుకుని మనిషి పొరబడుతున్నాడు, భ్రమపడుతున్నాడు. అవన్నీ నిజాలు అనుకుని తనను తాను మరచిపోతున్నాడు.

**లక్ష్యం పెట్టుకోవాలి :** కొత్త క్యాలెండర్ బాగుంటుంది. రంగులు అదిరిపోతాయి. మంచి ఫోటోలు ఉంటే ఇంకా బాగా ఉంటుంది. దానిని తెచ్చి ఇంట్లో పెట్టుకుంటే ఫలితం ఏముంది. అందులో రోజులు అలా గడిచిపోతూనే ఉంటాయి. ఇక న్యూ ఇయర్ అని ఎన్నో మోసుకొస్తుందని తనను అందలాలు ఎక్కిస్తుందని ఆశలు పడడం కంటే అమాయకత్వం మరోటి ఉండదు. ఎందుకంటే కాలం నీతోనే లేదు, నీకోసమే రాలేదు, నీ ఒక్కరిని ఉద్ధరించడానికే లేదు. ఈ విషయాన్ని తెలుసుకుని తాను చేయాల్సింది ఏంటో గ్రహించాలి. అపుడు కొత్త పాత రోత ఏవీ ఉండవు. అంతా టార్గెట్ మీదనే ఉంటుంది.

**విజయాలు అపుడే :** సక్సెస్ ఎవరికి అయినా ఊరకే రాదు, దాని కోసం ఎంతో పరిశ్రమించాలి. పట్టుదల పట్టాలి. గట్టి సంకల్పం ఉండాలి. ఒక తపస్సులా పూర్తి ఏకాగ్రతతో పనిచేయాలి. అపుడే ఘన విజయం దక్కుతుంది. కసి కృషి కలిస్తేనే జయం లభిస్తుంది అన్నది పెద్దల మాట. అందువల్ల కాలానికి గేలం వేయాలనుకుని అతి తెలివి చూపిస్తే అక్కడే ఆగిపోతావు. టైమ్ తో గేమ్ ఆడాలనుకుంటే ఎక్కడికీ కదలకుండా ఉండిపోతావు. సో నీవేంటో తెలుసుకో. నీ శక్తిని పూర్తిగా వినియోగిస్తూ నీవు అనుకున్న రంగంలో విజయాలు నమోదు చేసుకో. అపుడు అనంత కాలంలో నీవు అనే అల కూడా ఎంతో కొంత ఉనికిలో ఉంటావు.

# లక్ష జీతం ఉన్నా సేవింగ్స్ సున్నా.. బెంగళూరులో ఎందుకిలా..!

ప్రధానంగా ఐటీ ఉద్యోగులకు స్వర్గధామంగా బెంగళూరు ఉందని అంటారు. ఐటీ జాబ్ చేయాలనుకునేవాళ్లు చాలా మంది తెలుగువారు సైతం ముందు హైదరాబాద్ లో కోర్సు పూర్తి చేసి, బెంగళూరు బస్సు ఎక్కేస్తుంటారని చెబుతారు. ఇక పెళ్లైన తర్వాత సిలికాన్ వ్యాలీలో కాపురం.. ఇంటి అద్దెలు.. కిరాణా ఖర్చులు.. రవాణా ఖర్చులు.. మొదలైనవి అన్నీ కలిపి ఇప్పుడు సగటు మధ్యతరగతి వ్యక్తి నెలకు రూ.లక్ష సంపాదిస్తున్నా సేవింగ్స్ సున్నాగా మారిన పరిస్థితి అనే విషయం సంచలనంగా మారింది. అవును... బెంగళూరులో కాస్ట్ ఆఫ్ లివింగ్ రోజు రోజుకీ పెరిగిపోతుందని అంటున్నారు. ఈ విషయంలో అన్నింటికంటే ముందు ఉన్నది ఇంటి అద్దె కాగా.. ఆ తర్వాత కిరాణా ఖర్చులు, పిల్లలుంటే స్కూలు ఫీజులు, పెద్ద వాళ్లుంటే మెడికల్ ఖర్చులు, రవాణా ఖర్చులు... ఏ విధంగా చూసుకున్నా ఓ మధ్య తరగతి కుటుంబం సిలికాన్ వ్యాలీలో ఓ మోస్తరు కంఫర్టబుల్ గా బ్రతకాలంటే.. కచ్చింతంగా లక్ష రూపాయల వరకూ ఖర్చవుతుందని.. ఆ పైన వచ్చే ఆదాయమే సేవింగ్స్ లోకి వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు. ఇందులో ముందుగా బ్యాచిలర్స్ విషయానికొస్తే... ప్రాథమిక బడ్జెట్ లో అద్దె రూ.18 నుంచి రు.25 వేల వరకూ ఉంటుందని చెబుతున్నారు. ఇక మిగిలిన లైఫ్ స్టైల్ పై ఆధారపడి మిగతా ఖర్చులు ఉంటాయి. ఇక.. ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులు ఉండే (ఓ మధ్యతరగతి) కుటుంబం విషయానికొస్తే.. ప్రైమరీ బడ్జెట్ లో రూ. 35 నుంచి రూ.45 వేల వరకూ ఉండగా.. కాస్త



కంఫర్ట్ బుల్ జోన్ విషయానికొస్తే డబుల్ బెడ్ రూమ్ అద్దె రూ.55 వేల నుంచి రు.80 వేల వరకూ ఉన్న పరిస్థితి. సరే... ప్రైమరీ బడ్జెట్ లోనే లెక్కేసుకుని సరాసరిన నెలకు రూ.40,000 ఇంటి అద్దె అనుకుంటే... ఇక మిగిలిన ఖర్చులు కూడా సిలికాన్ వ్యాలీ స్థాయిలోనే ఉన్నాయని అంటున్నారు. ఇందులో కిరాణా సరుకులకు రూ.10,000.. ఎలక్ట్రికల్, వాటర్, ఇంటర్నెట్ వంటి యుటిలిటీస్ ఖర్చు రూ.5,000 వరకూ ఉంటుందని చెబుతున్నారు. ఇక రవాణా విషయానికొస్తే సరాసరిన రోజుకు రూ.150 నుంచి రూ.200 వేసుకున్నా... రూ.5,000 తప్పదని చెబుతున్నారు. ఇంట్లో స్కూలు పిల్లలు ఉంటే సరాసరిన ఒక బిడ్డకు నెలకు రూ.10,000 నుంచి రూ.25,000 వరకూ ఖర్చయ్యేలా ఫీజుల మోత మోగుతుందని అంటున్నారు. ఇక వినోదం ఖర్చు.. ఎప్పుడైనా బయటకు వెళ్లి ఓ మోస్తరు రెస్టారెంట్ లో భోజనం.. వీకెండ్స్ లో సాయంత్రం పూట సరదాగా ఫ్రెండ్స్ తోనో, కొలీగ్స్ తోనో చీర్స్ అంటే.. వీటికి దుస్తులు, పాదరక్షల షాపింగ్ కూడా తోడైతే... వెరసి... రూ.1,00,000 వరకూ కనీసం ఖర్చవుతుందని అంటున్నారు. వీటిలో ఎంత తగ్గించుకున్నా... ఇంటి అద్దె తప్పదు, కిరాణా తప్పదు, యుటిలిటీస్, స్కూల్ ఫీజులు ఏవీ తగ్గించుకున్నా తగ్గేవి కాని పరిస్థితి. మహా అయితే క్యాబ్ లో వెళ్లేవారు మెట్రోలోనో, బస్సుల్లోనో వెళ్లగలరు! కారు లో వెళ్లేవారు.. అది ఆపి షేర్ ఆటోలో ప్రయాణించగలరు! ఓ మోస్తరు మిడిల్ బడ్జెట్ రెస్టారెంట్ కి వెళ్లేవారు.. ప్రైమరీ బడ్జెట్ హోటల్ తోనే సరిపెట్టుకోవచ్చు! ఎంత చేసినా.. ఓ జంట, అటు పిల్లలు కానీ, ఇటు ఫ్యామిలీతో కానీ ఉన్నంతలో సర్దుకుని బ్రతకాలంటే రూ.లక్ష మినిమం అని చెబుతున్నారు! అంటే... బెంగళూరులో సేవింగ్స్ చేసే అవకాశం రావాలంటే వేతనం రూ.లక్షకు పైగానే ఉండాలన్నమాట. ఇక వర్కింగ్ కపుల్ అయితే ఒకరి జీతాన్ని సేవింగ్స్ గా మార్చుకోవచ్చన్నమాట! దూరపు కొండలు నునుపు అన్నా.. పరుగెత్తి పాలు తాగడం అనుకున్నా.. కెరీర్ లో గ్రోత్ ఉండాలంటే సిలికాన్ వ్యాలీలో ఈ మాత్రం ఖర్చులు తప్పవు అనేది మరికొందరి మాట!

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం, 03 డిసెంబర్ 2025




www.viswamvoice.com

కోనసీమ భౌగోళిక పరిస్థితులు అందాలు విశిష్టతను

## విశ్వవ్యాపితం చేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలు, ఈతల పోటీలు రంగోలి పోటీలు, పతంగులు పోటీలు, ఈనెల 11, 12, 13 తేదీలలో సమర్థవంతంగా నిర్వ హిస్తూ కోనసీమ భౌగోళిక పరిస్థితులు అందాలు విశిష్టతను విశ్వవ్యాపితం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు ప్రజాప్ర తినిధులకు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక మండల పరిధిలోని పులిదిండి గ్రామంలో కయాకింగ్ డ్రాగన్ బోటింగును జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మూడు రోజుల పాటు నిర్వ హించనున్న పోటీల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లను వారు పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర పండుగగా ఈ యొక్క ఉత్సవ పోటీలను మూడు రోజులపాటు పకడ్బందీ రక్షణ భద్రత ఏర్పాట్ల మధ్య విజయవంతంగా నిర్వహిం చాలని అధి కారులను ఆదే శించారు. సందర్శకులు తాకిడి కి అనుగుణంగా జెట్టీలు లైఫ్ జాకెట్లతో రక్షణ పరమైన ఇండస్ట్రీ జాగ్రత్తలు పాటిస్తూ క్రియాశీలకంగా వహించాల న్నారు.కయాకింగ్, డ్రాగన్ బోటింగ్ పోటీల నిర్వహణకు ముందే స్పష్టమైన ప్రణాళిక, భద్రతా ప్రమాణాలు,



సాంకేతిక నియమాల పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు.బోట్లు పడవలు, ప్యాడిల్స్, లైఫ్ జాకెట్లు రక్షణ బోటు,సేఫ్టీ బోట్ మెడికల్ టీం వంటి కనీస సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలన్నారు.గత ఏడాది కన్నా ఈ ప్రాంత విశిష్టత కు వన్నె తెచ్చే విధంగా రెట్టింపు ఉత్సాహంతో ఈ ఏడాది నిర్వహించాలని స్థానిక శాస నసభ్యులు బండారు సత్యా నందరావు అన్నారు. సం క్రాంతిని పురస్కరించుకుని ఈ మూడు రోజులపాటు ఈ యొక్క విజయవంతం గా నిర్వహిస్తూ రాష్ట్రవ్యా ప్తంగా ఈ యొక్క డ్రాగన్ పోటీ ఉత్సవాలకు వన్నె మరియు గుర్తింపు తేవాలని సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కమిటీ సభ్యులకు సూచించారు. కోనసీమ ప్రాంత ఖ్యాతిని ఇనుమడింప చేసేలా రెట్టింపు ఉత్సాహంతో ఈ యొక్క డ్రాగన్ పడవల పోటీలను అత్యంత వైభవోపేతంగా కనుల పండుగగా అంగ రంగ వైభవంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు యొక్క ఈవెంట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్నారు బొబ్బర్లంక నుండి లొల్ల లాకుల వరకు మేజర్ మెయిన్ కాలువ రెండు లక్షల ఎకరాల ఆయకట్టుతో ఉండడం మన అందరి అద ృ ష్టంగా భావించాలన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాం తం టూరిజం హబ్ గా తీర్చిదిద్దబడి సతాశీతాలను ఇచ్చేలా జిల్లా కలెక్టర్ వారు ప్రత్యేక చొరవ తీసుకోవడం హర్షనీయమన్నారు జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ రాహుల్ మీనా ప్రసం గిస్తూ అఖండ గోదావరి తీర ప్రాంత సాంస్క ృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా హిందువుల అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని ఈ ఉత్సవాలు నిర్వ హించడం సంతోషదాయకమన్నారు. ఈ పోటీల నిర్వహణలో స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ వా రు తీసుకున్న చొరవను ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో పీ శ్రీకర్ డిఎస్పి మురళీమోహన్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, తాసిల్దారు ఆర్డి రామచంద్రమూర్తి మండల స్థాయి అధికారులు, శ్రేయ మీడియా బ ృందం బోటు ఫెస్టివల్ కమిటీ నిర్వాహకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీలకు కూడా రక్షణ చట్టం తేవాలి..

**కూటమికి గుదే రఘు నరేష్ విజ్ఞప్తి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రవర్ణాల మనుగడ, జీవనోపాధితో పాటు రక్షణ కల్పించడం కోసం రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కాపునాడు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గుదే రఘు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజమహేంద్రవరం కాపునాడు కార్యాలయం నుంచి ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాపు, కమ్మ, రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య, ఇతర కులాలకు కూడా అభద్రతాభావం కలగకుండా ఉండేలా మిగతా సామాజిక వర్గాలకు కల్పిస్తున్నట్లే రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని కులాలను సమదృష్టితో కూటమి ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓసి సామాజిక వర్గంలో ఉన్న వారు కూడా అధిక సంఖ్యా బలంతో ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న ఓసి ప్రజా ప్రతినిధులు ఈ విషయమై దృష్టి సారించి త్వరితగతిన ఓసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా రఘు నరేష్ కోరారు. దీనిపై త్వరితగతిన కార్యాచరణ చేసి ఓసి సామాజిక వర్గానికి మేలు చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు.

## వృత్తి అనుభవం, నైపుణ్యాలకు శిక్షణ

**నిరుద్యోగ యువత, తక్కువ వేతన ఉద్యోగులకు రిజ్యూమ్ బిల్డింగ్ అవకాశం**

**నైపుణ్యం పోర్టల్‌తో జీవనోపాధి మెరుగుదల : వి.జి.డి. మురళి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరుద్యోగ యువతతో పాటు వివిధ సంస్థల్లో సరైన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగుల జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్–ఎస్‌డిసి) ఆధ్వర్యంలో నైపుణ్యం పోర్టల్‌లో రిజ్యూమ్ బిల్డింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.జి.డి. మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు తమ వ ృత్తి అనుభవం, నైపుణ్యాలు, శిక్షణ వివరాలను నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు మరియు మెరుగైన వేతనాలకు అనుగుణంగా ప్రామాణిక రిజ్యూమ్‌ను సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. పనిచేస్తున్నప్పటికీ తగిన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలు పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అప్‌స్కిల్లింగ్, స్కిల్ సర్టిఫికేషన్, ఉద్యోగ మేళాలు మరియు ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా రూపొందిన రిజ్యూమ్‌లు కంపెనీలకు సులభంగా అందుబాటులో ఉండటంతో ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతమవుతుందని, తద్వారా అభ్యర్థుల ఆదాయం మరియు జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలిపారు.

## రైతుల హక్కులను కాపాడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మండలంలో 11,859 కొత్త పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం – నదురుబాదలో పాసుపుస్తకాలు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలతో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించటానికే కూటమి ప్రభుత్వం రీ సర్వే చేపట్టి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం, నదురుబాద గ్రామంలో మండల తహశీల్దార్ బి.వి భాస్కర్ అధ్యక్షతన రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పంపిణీ చేసిన పాసు పుస్తకాలను రద్దు చేసి, నిర్దిష్టమైన సమాచారంతో రాజముద్ర తో ముద్రించి రైతులకు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలతో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించటానికే కూటమి ప్రభుత్వం రీ సర్వే చేపట్టి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుందని వివరించారు. రైతుల హక్కులను కాపాడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భూమి సంబంధిత సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వేగుళ్ళ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల వ్యాప్తంగా 11,859 పాసు పుస్తకాలకు గానూ నదురుబాద గ్రామంలో 571 మంది రైతులకు రాష్ట్ర రాజముద్ర తో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసినట్లు మండల రెవెన్యూ అధికారి బి.వి భాస్కర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రాయవరం



మండలం తాసిల్దార్ బీవీ భాస్కర్ సమక్షంలో, మండపేట శాసనసభ్యులు, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని, నదురుబాద గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ. ఈ కార్యక్రమంలో రాయవరం ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన, నదురుబాద గ్రామ సర్పంచ్ చింతపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఉండవల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి దేవు వెంకటరాజు(శీను), మండలం లోని పలు గ్రామాల కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిత్రకళ ప్రతిభతో కలెక్టర్‌ను

## అబ్బురపరిచిన ఎంపీఎస్ విద్యార్థులు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం మారేడుబాక గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమంకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తికి మండపేట ఎంపీఎస్ 9వ తరగతి విద్యార్థిని మానేపల్లి కీర్తి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. కలెక్టర్ మారేడుబాక వస్తున్నారని తెలుసుకున్న విద్యార్థిని కీర్తి అప్పటికప్పుడు తరగతి గదిలో కలెక్టర్ ప్రతిరూపాన్ని పెన్సిల్ ఆర్ట్ తో చిత్రీకరించింది. చెవులకు వినిపించని స్వరాలు హృదయంతో మాట్లాడతాయి అన్నట్లుగా ఉన్న ఈ చిత్రపటంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కీర్తితో ముచ్చటిస్తున్న కలెక్టర్ ఆశ్చర్యచకితురాలై విద్యార్థినిని అభినందించారు. స్కూల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ చిత్రలేఖనం ఉపాధ్యాయులు సౌధాఘర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, మహేష్,ముత్యాల శ్రీను, విద్యార్థులు వర్షిత, అఖిల, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ విలీనంలో అలుపెరుగని పోరాటానికి ఆత్మీయ సత్కారం

**జనవరి 4న మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ కు ఘన సత్కారం – ప్రజలు ప్రతి సమస్యలలోనూ జెఏసీ అండగా ఉంటుంది**

**సన్మానం కార్యక్రమానికి భారీ జన సమీకరణ చేయాలి – నియోజకవర్గ జెఏసి చైర్మన్ కామన**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గం రాజమహేంద్రవరం కేంద్రంగా గల తూర్పుగోదావరి జిల్లాలో విలీనం కావడానికి మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య పాత్ర పోషించారని మండపేట నియోజకవర్గం జేఏసీ చైర్మన్ కామన్ ప్రభాకర్ రావు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆలయ సమావేశ ప్రాంగణంలో మండపేట నియోజకవర్గ జెఏసి నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కామన మాట్లాడుతూ మూడు సంవత్సరాల పాటు నియోజకవర్గ ప్రజలు సుమారు 70 కిలోమీటర్ల దూరం ప్రయాణించి జిల్లా కేంద్రాన్ని చేరుకునే పరిస్థితి అనుభవించారని, ఆ పరిస్థితి నుండి ప్రజలను విడిపించడంలో మండపేట శాసనసభ్యులు అలుపెరుగని పోరాటం చేసారని కొనియాడారు. ఎంతమంది అడ్డుకునే ప్రయత్నాలు చేసినా పట్టు వదలని విక్రమార్కునిగా అనుకున్న లక్ష్యం వైపు నియోజకవర్గాన్ని చేర్చారని, నియోజకవర్గ జేపీసీ ద్వారా ప్రజల పక్షాన తమ గొంతు వినిపించేందుకు అన్నివేళలా ముందుంటామని వివరించారు. జాతి,కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావును మండపేట పట్టణంలో జనవరి 4 ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో సన్మానించనున్నారని ఈ కార్యక్రమానికి భారీగా జనసమీకరణ జరిగించాలని స్థానిక నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ కోన సత్యనారాయణ ,ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు, బీసీ సంఘం నాయకులు వీరమల్ల శ్రీనివాస్, బీసీ టౌన్ ప్రెసిడెంట్ మల్లివలస గణపతి రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉండ్రాజపు అర్జున్, ప్రముఖ పాత్రికేయులు వేమగిరి రాజు, కాంగ్రెస్ నాయకులు శివకోటి సుబ్రహ్మణ్యం, రాయవరం గ్రామ టిడిపి నాయకులు ఉండవల్లి రాంబాబు ,వల్లూరి శ్రీనివాసు, జనసేన నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు ,తెదేపా అమలాపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి దేవు వెంకటరాజు(శ్రీను), జనసేన నాయకులు నామాల చంద్రరావు, రాయవరం పాత్రికేయ పెద్దలు ఎం రాజు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ డెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం అమలాపురం పుల్లయ్య రామాలయం సెంటర్ వద్ద నూతనంగా ది పార్టీ డెన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న, అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమం లో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బయి వెంకన్న, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, బీజేపీ నాయకులు అడపా శ్రీను, మోకా సుబ్బారావు, గిడుగు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి జిల్లాల జలధార మంచినీటి స్కీం నకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి అమలాపురం వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్థానిక గడియార స్తంభం సెంటర్లో పాలాభిషేకం చేసిన శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, కంకటల రామం, ఆర్‌డిఎస్ ప్రసాద్, తిక్కారెడ్డి నేతాజీ, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, కంచిపల్లి అబ్బులు, నాగమానస, బోనం సత్తిబాబు, బొర్రా ఈశ్వరరావు, అబ్బాయి వెంకన్న, నంద్యాల దొరబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కంచుకోటని నిర్మించిన గంటా..

టీడీపీకి చెందిన సీనియర్ నాయకుడు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుది పాతికేళ్ళకు పైగా రాజకీయ ప్రయాణం. ఒకసారి ఎంపీగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా ఆయన గెలిచారు. ఎక్కడ పోటీ చేసినా విజయం ఆయన ఖాతాలో పడుతుంది. అల అజేయుడిగా గంటాకు రికార్డు ఉంది. అంతే కాదు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి ఏపీలో మంత్రిగా రెండేళ్ళ పాటు పనిచేశారు. టీడీపీ ప్రభుత్వంలో బాబు నాయకత్వంలో అయిదేళ్ళ పాటు కీలక మంత్రిత్వ శాఖలు చూశారు. విమర్శలు ఎవరి మీద హార్ష్ గా చేయకుండా అందరితో మంచిగా ఉంటూ అజాత శత ృవుగా పేరు గడించారు గంటా. ఒక విధంగా ఆయన రాజకీయ జీవితం చాలా మందికి స్ఫూర్తిగా ఉంటుంది.

**న్యూ ఇయర్ వేళ :**

ఇక భీమిలీ నుంచి 2024 ఎన్నికల్లో రెండోమారు గెలిచిన గంటా ఈసారి సాధారణ ఎమ్మెల్యేగానే ఉంటున్నారు. దానికి సామాజిక ప్రాంతీయ సమీకరణలు



కారణంగా ఉన్నాయి. అయినా సరే నిరుత్సాహం చెందకుండా ఆయన ఎమ్మెల్యేగా ఉంటూ ప్రజలతో నిత్యం మమేకం అవుతున్నారు. దాని ప్రభావం ఫలితం ఏమిటి అన్నది 2026 న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా స్పష్టంగా కనిపించింది. విశాఖలో ఉన్న గంటా నివాసానికి భీమిలీలో ఉన్న క్యాడర్ లీడర్ తో పాటు పెద్ద ఎత్తున జనాలు కూడా తరలివచ్చారు. గంటాకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్ చెప్పాలని వారు ఎంతో తపన పడడం చూస్తే గంటా వారితో ఎంతగా కలసిపోయారో అర్థం అవుతుంది.

**కుమారుడి కోసం :** ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజకీయంగా విరామం ప్రకటించాలని గంటా ఆలోచిస్తున్నారు. ఆయన పుట్టిన రోజు గత నెలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మనసులో మాటను చెప్పేశారు. రిటైర్మెంట్ జీవితం మీద కూడా తగిన యాక్షన్ ప్లాన్ తో ఉన్నారు. తన వారసుడిగా కుమారుడు గంటా రవితేజాను చూసుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన ప్రతీ పల్లెను చుట్టి వస్తున్నారు. ప్రతీ ఊరిలోకి వెళ్తున్నారు. చిన్న నుంచి పెద్ద కార్యక్రమం ఏది జరిగినా అటెండ్ అవుతున్నారు. వెంట కుమారుడిని కూడా తీసుకుని వెళ్తున్నారు. అలా తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు రాచబాట వేసే ప్రయత్నంలో ఉన్నారు.

## చింతలూరు గ్రామంలో ఎన్నారై సహకారంతో 30 డస్ట్ బిన్ల ఏర్పాటు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం పరిధిలో చింతలూరు గ్రామ అభివృద్ధికి ఎన్నారై సహకారంతో పలువురు కృషి చేస్తున్నారు. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ చింతలూరు రూపుదిద్దుకునేలా ప్రయత్నిస్తున్నామని శుక్రవారం వారు తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు రూ.6వేల ఖర్చుతో 30 స్టీలు డస్ట్ బిన్ లను గ్రామంలో అన్ని వీధుల్లోనూ శాశ్వతంగా ఏర్పాటు చేశారు. గ్రామంలో వీధులన్నింటిని కార్మికులతో శుభ్రం చేయిస్తున్నారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా డస్ట్ బిన్లలో వెయ్యాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలవని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వఛ్ఛ చింతలూరు సాకారమవుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో గన్ని వెంకట్రావు, దండంగి రామారావు, పంచాయతీ సెక్రెటరీ వీరన్న చౌదరి శుక్రవారం గ్రామంలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు

## ఎడిటర్ వాయిస్

# టీడీపీ ఎంపీ అభ్యర్థి ఫిక్స్... వైసీపీ మాటేంటి..?

ఎన్నికల టూ ఎన్నికలు అన్నట్లుగా దేశంలో రాజకీయాలు సాగుతున్నాయి. అయిదేళ్ళు ఇపుడు బొత్తిగా తక్కువ సమయంగా కనిపిస్తోంది. అందుకే పదిహేనేళ్ళ పాటు అధికారం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇక ఒక ఎన్నికల్లో గెలిచేశాం కదా అని ఎవరూ రిలాక్స్ కావడం లేదు, అధినేత నుంచి ప్రజా ప్రతినిధుల వరకూ వచ్చే ఎన్నికల్లో కూడా జెండా పాతాలని పట్టుదల చూపిస్తున్నారు. పైగా చేతిలో అధికారం ఉన్నపుడే మరింతగా ఇమేజ్ పెంచుకోవాలని కూడా చూస్తున్నారు.

**మూడేళ్లకు ముందే :**

ఇదిలా ఉంటే చాలా తొందరగానే ఏపీలోని ఒక ప్రతిష్టాత్మకమైన ఎంపీ నియోజకవర్గానికి ఎంపీ అభ్యర్థి ఫిక్స్ అయిపోయారు. విశాఖ ఏపీలో టాప్ లో ఉండే సీటు. ఈ సీటు నుంచి పోటీ చేయడానికి ఎంతో మంది చూస్తారు. పార్లమెంట్ లో కూడా అందరికీ తెలిసే ఎంపీ సీట్లలో విశాఖ ముందు వరసలో ఉంటుంది. సౌత్ లో మోస్ట్ హాట్ ఫేవరేట్ సిటీగా విశాఖ ఉంటుంది కాబట్టి దేశంలో సైతం అక్కడ నుంచి గెలిచి వచ్చిన ఎంపీ విషయంలో అందరి ఫోకస్ ఉంటుంది. అలా చూస్తే 2024 ఎన్నికల్లో ఎంపీగా టీడీపీ కూటమి తరపున పోటీ చేసిన శ్రీ భరత్ గెలిచారు. ఇక వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ళకు పైగా సమయం ఉంది. అయితే 2029లో కూడా తాను ఎంపీగానే పోటీ చేస్తాను అని శ్రీభరత్ తాజాగా ప్రకటించి సంచలనం రేపారు.

**బీజేపీ ఆశలు :** ఇక విశాఖ ఎంపీ సీటు మీద బీజేపీ ఆశలు పెట్టుకుంది. పొత్తులు ఉంటే ఎపుడూ బీజేపీకే ఈ సీటు ఇవ్వడం ఆనవాయితీగా ఉంటూ వచ్చేది. కానీ 2024 లో ఆ ఆనవాయితీ పూర్తిగా తప్పింది. విశాఖకు బదులుగా అనకాపల్లి సీటుని బీజేపీకి ఇచ్చారు. ఇక 2029 లో కూడా అదే జరుగుతుంది అని అంటున్నారు. ఎందుకంటే అక్కడ నుంచి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మరోసారి పోటీ చేయాలని చూస్తున్నారు అని అంటున్నారు. దాంతో టీడీపీకే విశాఖ సీటు అదీ భరత్ కే అన్నది కన్ ఫర్మ్ అయిపోయినట్లే. పైగా ఆయన లోకేష్ కి తోడల్లుడు, బాలయ్యకు అల్లుడు కాబట్టి ఆయన ప్రాధాన్యత కచ్చితంగా ఉంటుందని అంటున్నారు.

**వైసీపీకి టఫ్ :** ఇక విశాఖ ఎంపీ సీటుకు ఇప్పటికి మూడు సార్లు పోటీ చేస్తే 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచింది. దానికి కారణం టీడీపీ జనసేన బీజేపీ ఒంటరిగా పోటీ చేశాయి. ఇంత జరిగినా టీడీపీకి విశాఖలో ఉన్న బలంతో కేవలం మూడు వేల ఓట్ల స్వల్ప తేడాతోనే భరత్ నాడు ఓటమి పాలు అయ్యారు. అయితే కూటమి విశాఖలో పటిష్టంగా ఉంది. పైగా 2024లో అయిదు లక్షలకు పైగా భరత్ కి మెజారిటీ వచ్చింది. ఇంకో వైపు చూస్తే వైసీపీకి ఎంపీ అభ్యర్థి ఎవరు అన్నది ఇప్పటికీ చర్చగా ఉంది. దాదాపుగా ఇరవై నెలలు దగ్గర పడుతున్నా విశాఖ పార్లమెంట్ పరిధిలో ధీటైన నాయకుడు ఎవరూ అన్నది చర్చలకే పరిమితం అవుతోంది. ఇక ఎన్నికల ముందు ఎవరిని దింపినా వర్కౌట్ అయ్యేది కాదని అంటున్నారు. ఎందుకంటే భరత్ జనంలో ఉంటూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. దాంతో పాటు మంచి పట్టు సాధించారు. దాంతో వైసీపీకి ఈ సీటు వెరీ టఫ్ అవుతుందని అంటున్నారు. ఎటూ టీడీపీ నుంచి భరత్ మళ్ళీ పోటీ చేయడం ఖాయం అయినందువల్ల వైసీపీ ఇప్పటి నుంచే బలమైన అభ్యర్థిని బరిలోకి దించి రంగంలోకి దిగకపోతే ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. చూడాలి మరి వైసీపీ నుంచి ఎవరు ముందుకు వస్తారో.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# గుడివాడ - గన్నవరం సేమ్ టు సేమ్.. వైసీపీ వాట్ నెక్స్ట్..!

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని రెండు కీలక నియోజకవర్గాలు ఏవి? అంటే.. వెంటనే గుర్తుకు వచ్చేది గుడివాడ, గన్నవరం. ఈ రెండు నియోజకవర్గాలు కూడా కమ్మ సామాజిక వర్గానికి పట్టుకొమ్మలు. ఇక్కడ నుంచి పోటీ చేసిన వారు.. కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం.. గెలిచిన వారు కూడా వారే కావడం గమనార్హం. ఇక, పార్టీల పరంగా చూసుకుంటే.. గన్నవరంలో టీడీపీకి పార్టీ పరంగా బలమైన పునాదులు ఉన్నాయి. ఇక, గుడివాడలో మాత్రం వ్యక్తిపరంగా పునాదులు ఏర్పడ్డాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో.. గుడివాడలో కొడాలి నాని వ్యక్తిగత ఇమేజ్‌తో గత నాలుగు సార్లుగా విజయం దక్కించుకున్నారు. ఇక, గన్నవరంలో మాత్రం అటు టీడీపీ, ఇటు వ్యక్తిగత ఇమేజ్‌ను కలగలిపి.. వల్లభనేని వంశీ వరుస విజయాలు దక్కించుకున్నారు. కానీ.. వ్యక్తిగత ఇమేజ్‌ను ఇరువురు స్వయంకృతంగా డ్యామేజీ చేసుకున్న నేపథ్యంలో ఇరువురు కూడా గత ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. ఇక్కడ పార్టీల కంటే



కూడా.. వ్యక్తిగత ఇమేజ్‌కు ప్రాధాన్యం ఉంది. ఇక, ఇప్పుడు మరింతగా ఇరువురి ఇమేజ్ తగ్గిపోయింది. పైగా.. ఎవరూ పార్టీలో వారి తరపున గళం వినిపించేందుకు కూడా రెడీ కాలేక పోతున్నారు. గుడివాడ విషయానికి వస్తే.. కొడాలి నాని గత 18 నెలలుగా ఎవరికీ చేరువ కాలేదు. నియోజకవర్గానికి వచ్చినా.. సొంత పనులకే పరిమితం అవుతున్నారు దీంతో ఆయన కేడర్ కూడా.. కకావికల్ అయిపోయింది. ఉన్న కొద్దిపాటి కేడర్ మాత్రమే ఆయన వెంట ఉంది. అయినా.. పార్టీ కార్యక్రమాలకు వారు దూరంగానే ఉంటున్నారు. దీంతో గుడివాడలో వైసీపీ జోరు.. హోరు ఎక్కడా కనిపించడం లేదు. ఇక, గన్నవరంలోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే వంశీ గ్రాఫ్ పెరగకపోగా.. ఆయన మరిన్ని కేసుల్లో చిక్కుకోవడంతో ఇప్పుడు ఆయనను పలకరించేవారు కూడా కనిపించడం లేదు. మరోవై పు.. వ్యక్తిగత ఇమేజ్ పోయింది.. పార్టీ పరంగా ఆయనకు దన్ను కూడా కనిపించడం లేదు. ఇంకోవైపు గన్న వరం, గుడివాడ నియోజకవర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలుగా ఉన్న వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావులు.. ప్రజలకు చేరువ అవుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తున్నారు. దీంతో ఈ రెండు నియోజకవర్గాల్లో ఇప్పట్లో వైసీపీ హవా కనిపించే పరిస్థితి లేదని అంటున్నారు పరిశీలకులు.

# నాసిక్- సోలాపూర్ కారిడార్... ఏపీకి కేంద్రం వరం



ఎన్డీయే ప్రభుత్వం 2025లో జరిపిన చివరి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర?యాలు తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఒడిశాలోని జాతీయ రహదారి -326 విస్తరణ అలాగే బలోపేతం చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇది ఒక ముఖ్యమైన ప్రాజెక్టు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పుకొచ్చారు. దీని వల్ల గజపతి, రాయగడ కోరాపుట్ లలో ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని కేంద్రం భావిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని పర్యాటకం మరియు పరిశ్రమలను పెంచుతుందని, అలాగే గిరిజన ప్రాంతాలలో సమ్మిళిత అభివృద్ధిని వేగవంతం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది.

**తెలంగాణాతో దగ్గరగా :**

ఇదిలా ఉండగ మహారాష్ట్ర కోసం కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ఆరు లేన్ల నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రధానమంత్రి గతిశక్తితో అనుసంధానించబడింది. ఈ ప్రాజెక్ట్ ఒక కీలక ఘట్టంగా మారనుంది. దీంతో ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది అని చెబుతున్నారు ఏకంగా పశ్చిమం నుండి తూర్పు వైపుగా అతి పెద్ద కనెక్టివిటీని పెంచుతుంది. అలగే కీలక రాష్ట్రాల మధ్య రవాణాను మరింతగా బలోపేతం చేస్తుందని లాజిస్టిక్స్‌ను పెంచుతుందని కేంద్రం చెబుతోంది. ఈ ప్రాజెక్ట్ లో ఏపీకి కూడా కనెక్టివిటీ పెరుగుతుంది. ఇపుడు చూస్తే చెన్నై నుంచి తిరువల్లూరు, రేణిగుంట, కడప, కర్నూలు మీదుగా మహారాష్ట్ర సరిహద్దులలోని హసాపూర్ వరకు నాలుగు-లేన్ల కారిడార్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇక కేంద్రం తాజాగా ఆమోదించిన ఆరు-లేన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే తో ఏకంగా ఏపీ నుంచి తెలంగాణాకు ప్రయాణ సమయాన్ని పెద్ద ఎత్తున తగ్గిస్తుందని చెబుతున్నారు.

**ఇదీ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే :** కేంద్రం ఆమోదించిన గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే మహారాష్ట్రలో 374 కిలోమీటర్ల పొడవైన ఆరు వరుసలతో నిర్మాణం అవుతుంది. నాసిక్ -సోలాపూర్- అక్కల్కోట్ కారిడార్ నిర్మాణంగా ఇది సాగుతుంది. ఏకంగా 9,142 కోట్ల రూపాయల ప్రాజెక్ట్ వ్యయంతో దీనిని ఆమోదించారు. దీనిని బీవోటీ విధానంలో చేపట్టనున్నారు. ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే తో నాసిక్, అహల్యనగర్, సోలాపూర్ వంటి ముఖ్యమైన నగరాలను ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుతో కనెక్ట్ చేయడం విశేషంగా చెప్పుకోవాలి.

**సగానికి సగం తగ్గుతుంది :** ఇక గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే తో ఏపీ నుంచి తెలంగాణాకు ప్రయాణించే సమయం పూర్తిగా తగ్గిపోతుంది. ఇప్పటిదాకా ఉన్న 201 కిలోమీటర్లు సగానికి సగం అంటే ఏకంగా 17 గంటల వరకూ తగ్గుంది అన్న మాట. ఇక దీని వల్ల కోప్పర్తి, ఓర్వకల్ వంటి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి సైతం ఎంతగానో సహాయపడుతుంది అని అంటున్నారు. ఫలితంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అటు సాధారణ ప్రయాణం కూడా సాగిపోతుంది. వ్యాపార వాణిజ్యపరంగా కూడా ఏపీ అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెరుగు అవుతాయి. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే మీద గంటకు 100 కిలో మీటల వేగంతో వెళ్లేలా రూపకల్పన చేస్తున్నారు. ఏపీకి కేంద్రం ఈ విధంగా ఒక వరం ఇచ్చినట్లే అని అంతా భావిస్తున్నారు.

## కడప పెరిగింది...
# కూటమి మార్క్ పాలన




ఏపీలో అతి పెద్ద జిల్లా ఏది అంటే వైఎస్సార్ కడపనే ఇపుడు చెప్పుకోవాలి. తాజాగా టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్తగా రెండు జిల్లాలను ఏర్పాటు చేసింది. అవి మార్కాపురం, పోలవరంగా ఉన్నాయి. అలాగే అయిదు రెవిన్యూ డివిజన్లు కొత్తగా ఆవిర్భవించాయి. అలాగే నియోజకవర్గాలలో మండలాల్లో మార్పులు చేర్పులు చేశారు. దాంతో గతంలో అతి పెద్ద జిల్లాగా ఉన్న అనంతపురం తాజా మార్పులతో తన నంబర్ వన్ ప్లేస్ కోల్పోయింది. ఆ స్థానంలోకి కడప జిల్లా వచ్చింది.

**రాజంపేట విలీనంతో :**

వైఎస్సార్ కడప జిల్లాలో రాజంపేట నియోజకవర్గం కలవడంతో అత్యధిక మండలాలు కలిగిన జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన లో భాగంగా అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలు రాజంపేట, నందలూరు, వీరబల్లె, సుండుపల్లె జిల్లాలో విలీనమైనట్లుగా అధికారులు తెలిపారు. ప్రస్తుతం 40 మండలాల తో రాష్ట్రంలోనే అత్యధిక మండలాలు గల జిల్లాగా నిలిచిందని అన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. విలీనంతో పెద్ద జిల్లాగా కడప : రాజకీయంగా చూస్తే కడప జిల్లా వైసీపీ పట్టు ఉందని చెబుతారు. అలాంటి చోట కొత్త జిల్లాల మార్పు చేర్పులలో భాగంగా ఏకంగా పెద్ద జిల్లా చేయడం విశేష పరిణామం అంటున్నారు. ఇది కూటమి ప్రభుత్వం మార్క్ పాలనగా అంటున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అన్ని జిల్లాలు ఎటు వంటి వివక్ష లేకుండా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యమని కూటమి నేతలు చెబుతున్నారు. అందులో భాగమే ఇపుడు కడప జిల్లాలో అధిక మండలల కూర్పు జరిగింది అని గుర్తు చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో : మరో వైపు చూస్తే 2026లో మండల ఎన్నికలు జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. మరి ఎక్కువ మండలాలు ఉన్న కడప జిల్లాలో ఎవరికి ఎక్కువ సీట్లు దక్కుతాయన్నది కూడా చర్చగా ఉంది. ఏది ఏమైనా పాలనాపరంగా సరైన నిర్ణయం తీసుకున్నమని ప్రజామోదంతోనే తమ పాలన సాగుతుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని కూటమి నేతలు అంటున్నారు.

## బిజినెస్ వాయిస్

### బిర్యానీ.. బంగారం.. ఐ ఫోన్స్..
# న్యూ ఇయర్ రోజు మన వాళ్ళు ఏం చేశారంటే..!



కొత్త సంవత్సరం 2026కి స్వాగతం చెప్పే సందర్భంలో.. 2025 డిసెంబర్ 31 రాత్రి..భారతదేశంలో కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు జరిగాయి. ఈసారి ఎక్కువ మంది బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో..స్నేహితులతో కలిసి కూర్చొని ఇష్టమైన ఆహారాన్ని ఆర్డర్ చేసుకున్నారు. ఈ ట్రెండ్‌ను స్పష్టంగా చూపించింది ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గి. న్యూ ఇయర్ ఈవ్ సాయంత్రం నుంచే ఆర్డర్లు భారీగా పెరిగాయి. ముఖ్యంగా బిర్యానీకి విపరీతమైన డిమాండ్ వచ్చింది. సాయంత్రం 7:30 గంటలకే రెండు లక్షలకు పైగా బిర్యానీ ప్లేట్లు ఆర్డర్ అయ్యాయి. ఇది చూసిన నెటిజన్లు..బిర్యానీ అంటే ఇండియన్లకు ఎంత ఇష్టమో మరోసారి రుజువయింది అంటూ.. కామెంట్లు పెడుతున్నారు. ఏ పండుగైనా, ఏ వేడుకైనా బిర్యానీ లేకుండా పూర్తికాదని మరోసారి నిరూపితమైంది. బిర్యానీతో పాటు బర్గర్లు కూడా పెద్ద సంఖ్యలో ఆర్డర్ అయ్యాయి. రాత్రి 9:30 గంటల కల్లా 90 వేలకుపైగా బర్గర్లు డెలివరీ అయ్యాయి. అదే సమయంలో కొందరు లైట్ ఫుడ్‌ను కూడా ఇష్టపడ్డారు. ఉప్మా, ఖిచ్డీ..సలాడ్ లాంటి సింపుల్ ఆహారాలను కూడా వేల సంఖ్యలో ఆర్డర్ చేశారు. ఇక తీపి పదార్థాల విషయానికి వస్తే.. గాజర్ కా హల్వా లాంటి సంప్రదాయ స్వీట్‌కు మంచి డిమాండ్ వచ్చింది. వేల సంఖ్యలో హల్వా ఆర్డర్లు రావడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కొత్త సంవత్సరం అంటే తీపితోనే మొదలవ్వాలనే భావన ఇంకా బలంగా ఉందని ఇది సూచించింది. ఈసారి మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. గిఫ్టింగ్ ట్రెండ్ కూడా ఈ న్యూ ఇయర్ కి బాగా జరిగింది. చాలామంది తమ కోసం కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం ఆహారం, వస్తువులు ఆర్డర్ చేశారు. ముఖ్యంగా ఎక్కువ మంది ఐఫోన్లు.. బంగారం గిఫ్ట్‌గా పంపించారు. ఈ ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మొత్తానికి, ఈ న్యూ ఇయర్ ఈవ్ భారతీయులు ఇంట్లోనే ఉండి..ఆహారం తింటూ.. ఫ్రెండ్స్ కి గిఫ్ట్ పంపిస్తూ.. ఆనందంగా కొత్త సంవత్సరాన్ని స్వాగతించారని స్పష్టంగా అర్థమవుతోంది.

# బిలియన్ డాలర్ కంపెనీలు ఇవే..

### మన ప్లేస్ ఎక్కడంటే..?

2025 నాటికి ప్రపంచంలో ఏ దేశం ఎక్కడ నిలిచింది అన్నదానిపై ఇటీవల ఒక సర్వే జరిగింది. ఇందులో ఈ గణాంకాలు చాలా స్పష్టంగా చెబుతున్నాయి. ఒక దేశ ఆర్థిక బలాన్ని ఎలా కొలుస్తారు? జీడీపీతోనా, జనాభాతోనా, లేక సహజ వనరులతోనా? ఇవన్నీ ఉన్నా.. బిలియన్ డాలర్ కంపెనీల సంఖ్య మాత్రం ఆ దేశంలో ఉన్న వ్యాపార సామర్థ్యానికి, ఆవిష్కరణ శక్తికి, పెట్టుబడులపై నమ్మకానికి అసలైన అద్దం పడుతుంది. 2025 నాటికి ప్రపంచంలో ఏ దేశం ఎక్కడ నిలిచింది అన్నదానిపై ఇటీవల ఒక సర్వే జరిగింది. ఇందులో ఈ గణాంకాలు చాలా స్పష్టంగా చెబుతున్నాయి.

**ఫస్ట్ ప్లేస్ అమెరికాదే..**

అగ్రస్థానంలో అమెరికా ఉండగా.. 1,873 బిలియన్‌డాలర్ కంపెనీలతో అది ఇంకా ప్రపంచ కార్పొరేట్ రాజధానిగానే కొనసాగుతోంది. టెక్నాలజీ, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, ఎంటర్‌టైన్‌మెంట్.. ప్రతి రంగంలోనూ అమెరికా కంపెనీలు గ్లోబల్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. స్టార్టప్ ఎకోసిస్టమ్ నుంచి మల్టీనేషనల్స్ వరకూ ఒక నిరంతర గొలుసుగా అక్కడ వ్యాపార వృద్ధి సాగుతోంది. రెండో స్థానంలో జపాన్ (404 కంపెనీలు). ఒకప్పుడు 'లాస్ట్ డెకేడ్' అంటూ విమర్శలు ఎదుర్కొన్న జపాన్, మళ్లీ స్థిరంగా ఎదుగుతోంది. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, ప్రిసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో జపాన్ కంపెనీలకు ఇప్పటికీ గ్లోబల్ డిమాండ్ ఉంది. నెమ్మదిగా కానీ బలంగా ఎదిగే వ్యాపార సంస్కృతి ఈ సంఖ్యల్లో కనిపిస్తోంది. మూడో ప్లేస్ లో కొనసాగుతున్న భారత్.. మూడో స్థానంలో భారత్ నిలవడం నిజంగా గర్వకారణం. 348 బిలియన్‌డాలర్ కంపెనీలతో భారత్ ఇప్పుడు కేవలం 'ఎమర్జింగ్ ఎకానమీ' కాదు, ఎమర్జ్ కార్పొరేట్ పవర్ అని చెప్పాల్సిన స్థాయికి చేరుకుంది. ఐటీ, ఫార్మా, ఇన్‌ఫ్రా, ఎనర్జీ, కన్స్యూమర్ గూడ్స్, ఫిన్‌టెక్ ప్రతి రంగంలోనూ భారత కంపెనీలు వేగంగా విస్తరిస్తున్నాయి. స్టార్టప్‌లు యూనికార్న్‌లుగా, యూనికార్న్‌లు బిలియన్‌డాలర్ ఎంటర్‌ప్రైజ్‌లుగా మారుతున్న దశ ఇది. నాలుగో స్థానంలో కెనడా (228) ఉంది. చిన్న జనాభా ఉన్నా, రిసోర్స్-రిచ్ ఎకానమీ, స్టేబుల్ పాలసీలు, బ్యాంకింగ్ అండ్ మైనింగ్ రంగాల్లో బలమైన కంపెనీలు కెనడాకు ఈ స్థానం తీసుకొచ్చాయి. ఆ తర్వాత యూకే (218) ఉంది. బ్రెగ్జిట్ తర్వాత కూడా లండన్ ఫైనాన్షియల్ హబ్‌గా నిలబడటం,



గ్లోబల్ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, మీడియా రంగాలు యూకే బలాన్ని నిలబెట్టాయి. ఐదో స్థానానికి పడిపోయిన చైనా.. ఆశ్చర్యకరంగా, చైనా (216) యూకే కంటే వెనుకబడింది. ఒకప్పుడు కార్పొరేట్ లిస్టుల్లో చైనా దూసుకెళ్లింది. కానీ ఇటీవల ప్రభుత్వ నియంత్రణలు, టెక్ కంపెనీలపై కఠిన వైఖరి, రియల్ ఎస్టేట్ సంక్షోభంఇవన్నీ చైనా వృద్ధిని కొంత నెమ్మదింపజేశాయి. అయినా కూడా 216 కంపెనీలు అంటే చిన్న విషయం కాదుబీ చైనా ఇంకా పెద్ద ప్లేయరే. తదుపరి స్థానాల్లో ఆస్ట్రేలియా మరియు జర్మనీ (143 చొప్పున) ఉన్నాయి. ఆస్ట్రేలియాకు మైనింగ్, ఎనర్జీ, ఫైనాన్స్ ప్రధాన బలం కాగా, జర్మనీకి ఆటోమొబైల్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్, కెమికల్స్ ప్రధాన ఆధారం. ఫ్రాన్స్ (131) లగ్జరీ బ్రాండ్స్, ఎనర్జీ, డిఫెన్స్ రంగాలతో నిలబడగా, స్విట్జర్లాండ్ (122) బ్యాంకింగ్, ఫార్మా, హై-వాల్యూ మాన్యుఫ్యాక్చరింగ్‌తో తన స్థానం నిలుపుకుంది. ఈ లిస్టులో అసలు గమనించాల్సిన విషయం ఏంటంటే.. భారత్ ఎదుగుదల. అమెరికా, జపాన్ లాంటి పాత దిగ్గజాల మధ్య భారత్ మూడో స్థానంలో నిలవడం యాదృఛికేం కాదు. డెమోగ్రాఫిక్ డివిడెండ్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ కల్చర్, గ్లోబల్ సప్లై చైన్ షిఫ్ట్ ఆల్ ఇవన్నీ కలిసి భారత్‌ను కార్పొరేట్ పవర్‌హౌస్‌గా మార్చుతున్నాయి. రేపటి రోజుల్లో ఉదయించే ప్రశ్న ఒకటే.. ఈ 348 కంపెనీలు 500 అవుతాయా? అవుతాయి.. కానీ దానికి అవసరం స్థిరమైన పాలసీలు, ఇన్నోవేషన్‌కు స్వేఛ? స్కిల్ డెవలప్‌మెంట్, గ్లోబల్ మార్కెట్లతో మరింత లోతైన అనుసంధానం. 2025 గణాంకాలు ఒక సంకేతం మాత్రమే. అసలు కథ ఇంకా ముందుంది.

విశ్వ వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
కోనసీమ జిల్లా ఎడిషన్

శనివారం, 03 జనవరి 2026
www.viswamvoice.com



# పడవల పోటీల ట్రైల్ రన్‌లో అపశృతి

**పడవపై నుంచి కాలువలో పడిన కోనసీమ కలెక్టర్ మహేష్ కుమార్ - లైఫ్ జాకెట్ ధరించడంతో తప్పిన ప్రమాదం**




**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం ప్రధాన పంట కాలువలో సంక్రాంతి సందర్భంగా ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పడవల పోటీలకు సంబంధించి శుక్రవారం ఉదయం నిర్వహించిన ట్రయల్ రన్‌లో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆత్రేయపురం మండలం పులిదిండి నుంచి ఆత్రేయపురం సమీపంలోని తాడిపూడి వంతెన వరకు శుక్రవారం పంట కాలువలో కయాకింగ్ పడవల పోటీలకు ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ స్వయంగా కయాకింగ్ పడవ నడుపుతుండగా పులిదిండి సమీపంలో కలెక్టర్ నడుపుతున్న పడవ బోల్తాపడడంతో ఆయన నీటిలో పడిపోయారు. ఆయన లైఫ్ జాకెట్ ధరించడంతో ప్రమాదం తప్పింది. వెంటనే సమీపంలో ఉన్న గజ ఈతగాళ్ళు ఆయనను ఒడ్డుకు చేర్చారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది..

**కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలు ప్రజలకు మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా సాగుతున్న కూటమిపాలన వైపు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. వాడపల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు నేతృత్వంలో ఆత్రేయపురం కుమ్మరి గూడెనికి చెందిన 50 శాలివాహన కుటుంబాలు శుక్రవారం వైసీపీని వీడి ఎమ్మెల్యే బండారు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. తెలుగుదేశం కుటుంబంలోకి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముళ్ళపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూసర్వే అవకతవకలను పరిష్కరించండి

**త్వరలో రెవెన్యూ క్లినిక్‌లు - మారేడుబాకలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సమస్యల నుండి విముక్తి కల్పించాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మండపేట మండలం మారేడుబాక లో ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి విచ్చేశారు. మరో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హాజరయ్యారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మటపర్తి గోవిందరాజు అధ్యక్షతన సభ నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ల, సర్పంచ్ గోవిందరాజు కలెక్టర్ ను దుస్సాల్వ తో సత్కరించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ విలీనం అయిన అనంతరం మొట్టమొదట మండపేట కు విచ్చేసిన కలెక్టర్ కు పలు సమస్యలు పరిష్కరించాలి విజ్ఞప్తి చేశారు. జిల్లా విభజన నోటిఫికేషన్ విడుదల తర్వాత అటు ఇటు కాకుండా అయ్యామని ఇప్పుడు పరిపాలనను గాడి లో పెట్టాలని సూచించారు. మండపేట నియోజకవర్గం లోని అన్ని శాఖల తో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల, టౌన్ లో వున్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా గత వైసీపీ హయంలో జరిగిన భూ సర్వే పై విమర్శలు గుప్పించారు. అన్ని అవకతవకలుగా ఉన్నాయని, భూ యజమానికి ఉన్న దస్తావేజులు పరిగణలోనికి తీసుకోకుండా ఎవరి ఆధీనంలో ఉంటే వారి పేరిట జారీ చేశారని ఆరోపించారు. కాగా టిడిపి అధికారంలో వచ్చాక వాటిలో మార్పులు చేయకుండా రాజముద్ర వున్న పాస్ బుక్ లు ఇస్తున్నారని తెలిపారు. దీనిపై తాను గతంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని వివరించారు. రామచంద్రపురం డివిజన్ లో ఇటువంటి తప్పులు సుమారు లక్ష వరకు ఉన్నట్లు అక్కడి అధికారులు తెలిపారని పేర్కొన్నారు. ఇప్పుడు గ్రామాల వారిగా ఈ తప్పులన్నీ పరిష్కరించాలని కోరారు. 2022 జిల్లా ల పునర్విభజన లో తాము ఎన్ని ఆందోళనలు చేసిన అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. కూటమి అధికారం లో వచ్చాక విలీనం సాధ్యమైందని తెలిపారు. ఇక్కడి ప్రజలకు రాజమహేంద్రవరం తో ఉన్న అనుబంధాన్ని వివరించారు. నియోజకవర్గం లో రూ 7 కోట్లు తో రహదారులు మరమ్మత్తులు చేపడతామని పేర్కొన్నారు. తాపేశ్వరం బైపాస్, మారేడుబాక నుండి పెద్ద కాల్వ వంతెన వరకు రహదారి అభివృద్ధి చేసి వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. మండపేట నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో నీ మిగిలిన నియోజకవర్గాల కంటే వెనుకబడి వుందన్నారు. ఈ నియోజకవర్గాన్ని ముందజ లో తీసుకువెళ్లాలని కోరారు. జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి మాట్లాడుతూ కొత్త సంవత్సరం లో తన తొలి సభ మారేడుబాక కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కొత్తగా జిల్లా లో విలీనం అయిన మండపేట సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రతి రెవెన్యూ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే వేగుళ్ళ తన ద ృష్టికి తెచ్చిన పాస్ బుక్ తప్పులను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. మండపేట విలీనానికి క ృషి చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఈ నెల 4 న సత్కరిస్తున్నామని ఈ కార్యక్రమం లో పాల్గొనాలని టిడిపి నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి, రెడ్డి ప్రసాద్ లు ఆహ్వాన పత్రిక కలెక్టర్ కు అందజేశారు. అనంతరం మారేడుబాక కు సంబంధించిన 395 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్డీఓ నాయక్, మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు, ఎంపిడిఓ సత్యనారాయణ, మండపేట పబ్లిక్ స్కూల్ అధినేత వల్లూరి చిన్నారావు, టిడిపి నాయకులు పుట్టా మాధవరావు, పసలపూడి శ్రీనివాస్, టేకి శ్రీనివాస్, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, విఆర్ ఓ లు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# టూరిజం హబ్‌గా ఆత్రేయపురం పరిసర ప్రాంతాల అభివృద్ధి

**ఈనెల 11 నుంచి ఆత్రేయపురంలో జాతీయ స్థాయి పడవల పోటీలు : ఎమ్మెల్యే సత్యానందరావు**
**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనాలతో కలిసి కయాకింగ్ పడవల పోటీల ట్రైల్ రన్**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం పరసర ప్రాంతాలను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 11,12,13 తేదీల్లో జరిగే సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలకు సంబంధించి ఆత్రేయపురం మండలం తాడిపూడి వంతెన వద్ద శుక్రవారం కయాకింగ్ పడవల పోటీల ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీవో పి శ్రీకర్, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ముదునూరి వెంకటరాజు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామక ృష? తదితరులతో కలిసి పాల్గొన్నారు. పులిదిండి నుంచి తాడిపూడి వంతెన వరకు పడవల మీద ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మహేష్ కుమార్ స్వయంగా కయాకింగ్ పడవ మీద ప్రయాణించడం విశేషం. అనంతరం పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ పోటీలకు వన్నె తెచ్చే విధంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ స్వయంగా కయాకింగ్ కార్యక్రమంలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు కురిపించారు. గత సంవత్సరం జరిగిన పోటీలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరును తీసుకువచ్చాయన్నారు. ఈ సంవత్సరం ఈ పోటీలను మరింత రెట్టింపు ఉత్సాహంతో మరింత బాగా నిర్వహించడానికి సన్నద్ధమయ్యామన్నారు. కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డిఓ శ్రీకర్, టూరిజం అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు ఇందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. బొబ్బర్లంక నుంచి లొల్ల లాకుల వరకూ రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే మెయిన్ కెనాల్ ఇక్కడ ఉండడం మన అద ృష్టమన్నారు. కోనసీమ ప్రాంత ఖ్యాతిని ఇనుమడింప చేసేలా రెట్టింపు ఉత్సాహంతో ఈ కాలువలో డ్రాగన్ పడవల పోటీలను అత్యంత వైభవోపేతంగా కనుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కాలువలో వాటర్ స్పోర్ట్స్, డ్రాగన్ పడవల పోటీలను ఏర్పాటు చేసి భవిష్యత్తులో పెద్ద టూరిజం హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ తప్పక ఫలిస్తాయని తెలిపారు. అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆత్రేయపురంలో జరిగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు పడవల పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 11వ తేదీన ఈత పోటీలు, 12, 13వ తేదీల్లో డ్రాగన్, కయాకింగ్, కెనోయింగ్ విభాగాల్లో పడవల పోటీలు నిర్వహిస్తామన్నారు. అలాగే లొల్ల లాకుల వద్ద జెట్ స్కీ, ఫుడ్ ఫెస్టివల్, రంగోలి పోటీలు కూడా ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ మూడు రోజులు ఈ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంటుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సందర్శకుల తాకిడికి అనుగుణంగా జెట్టీలు, లైఫ్ జాకెట్లతో రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అధికారులు, నిర్వాహకులకు సూచించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ సంక్రాంతి అనేది మన రాష్ట్రంలో జరుపుకునే ఒక అతిపెద్ద పండుగ అని సంప్రదాయాలకు, క్రీడలకు ఈ ఉత్సవాలు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీస్‌లో పాల్గొనడం అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. పోలీస్ శాఖ తరపున కూడా ఈ వేడుకలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూసంపూడి రామకృష్ణంరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, పి.ఎస్.రాజు, చేకూరి కృష్ణంరాజు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, తహసిల్దార్ ఆర్.డి.రామచంద్రమూర్తి, ఎంపీడీవో కె.ఎస్.ఎస్. వెంటట్రామన్, మండల స్థాయి అధికారులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల హక్కులను కాలరాసిన వ్యక్తి జగన్

**- వైసీపీ పాలనలో జరిగిన తప్పులను సరిచేస్తున్నాం**
**- ఆత్రేయపురం రెవెన్యూ గ్రామసభలో ఎమ్మెల్యే సత్యానందరావు**
**- జిల్లా కలెక్టర్ తో కలిసి పాస్ పుస్తకాల పంపిణీ**



**ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్ :** రెవిన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, గత వైసీపీ పాలనలో జరిగిన అవకతవకలను సరిచేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌తో కలిసి రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ శాఖలో ఎన్నో సమస్యలు తలెత్తి సంక్లిష్టంగా మారాయన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు తారు మారై నేటికీ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పాస్‌బుక్‌ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. లక్షలాది సమస్యలతో నిండిన వాటిని సరిచేయడానికి కూటమి ప్రభుత్వం సతమతం అవుతుందని, రెవెన్యూ మంత్రి అనగాని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి ఈ సమస్యలను పరిష్కరించి అందించడానికి క ృషి చేస్తున్నట్లు తెలిపారు. భూమిపై రైతులకు హక్కులు కాలరాసే విధంగా వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.శ్రీకర్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, తహశీల్దార్ ఆర్.డి.రామచంద్రమూర్తి, ఎం.పి.డి.ఓ.కె.ఎస్.ఎస్.వెంకట్రామన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమాణలు తొలగించకపోతే కఠిన చర్యలు : డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె ప్రసాద్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్ కెప్రసాద్ విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా హై స్కూల్ సెంటర్ నుంచి గోకుల సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి షాపుల యజమానులకు అమలాపురం పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్య గురించి వివరిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగించే ఆక్రమణలను తొలగించవలసిందిగా, షాపు యజమానులు వాలంటరీగా ఆక్రమణలను తీసివేసి అంతరాయం లేని ట్రాఫిక్కు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది అలా చేయని యెడల ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. దీనిలో అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు ఎస్ఐలు జోషి, ఏసుబాబులో పాల్గొన్నారు.

# మాధవి బాబు సేవలు మరువలేనివి

**జడ్పీ పాఠశాలలో వేగుళ్ళ రేణుక దేవి కళా వేదిక ప్రారంభం : చైర్ పర్సన్ రాణి**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేగుళ్ళ మాధవి బాబు సేవలు మరువలేనివని మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట డాక్టర్ పాలడుగు సత్యవతి చంద్రమౌళి జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో శ్రీ వేగుళ్ళ సూర్యారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన వేగుళ్ళ రేణుక దేవి కళావేదిక ను శుక్రవారం ప్రారంభించారు. ట్రస్ట్ అధినేతలు వివిఎస్ చౌదరి (మాధవి బాబు) రేణుకా దేవి ల ఐదున్నర లక్షల ఆర్థిక సహకారంతో నిర్మాణం చేసిన వేగుళ్ళ రేణుక దేవి కళావేదికను వేగుళ్ళ మాధవి బాబు దంపతులు ప్రారంభించారు. మున్సిపల్ చైర్పర్సన్ నూక దుర్గారాణి మాట్లాడుతూ వేగుళ్ళ మాధవి బాబు కుటుంబం మంచి దాత ృత్వం కలిగిందన్నారు. తాను చైర్పర్సన్ కావడానికి వారి కుటుంబ సహాయ సహకారాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని పేర్కొన్నారు. స్టేజి నిర్మాణానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ మాధవి బాబు కుటుంబం అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. మండపేటలో బస్టాండ్ నిర్మాణంలోనూ జూనియర్ కాలేజీ పాఠశాల నిర్మాణంలోనూ విద్యార్థినీ విద్యార్థుల చదివించడంలోనూ దాత ృత్వం కలిగిన వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకటరాజు మాట్లాడుతూ ఈ కళావేదిక విద్యార్థులకు చాలా ఉపయోగం అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ కు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును బాటలు వేయడానికి దోహదపడుతుందన్నారు. రేణుకా దేవి కుమార్తెలు మాధవి శైలేశు, గాయత్రీ చక్రవర్తులు ప్రసంగించారు. రేణుకా దేవి కుమారులు వేగుళ్ళ చైతన్య దంపతులను, కుమార్తెలను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బొబ్బ రామకృష్ణ, ఉపాద్యాయులుపుణ్యమంతుల శ్రీదేవి సునీత, బొల్ల సాయిరాం, పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

**సెల్ ఫోన్ డ్రైవింగ్**

# భావి జీవితాన్ని అంతం చేస్తుంది

**ఇంటి వద్ద నీమీద మీ కుటుంబం ఆధారపడి ఉంది**
**అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఆర్ఎస్ఐ ఏసుబాబు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంటి వద్ద నీమీద మీ కుటుంబం ఆధారపడి ఉంది అంటూ సందేశం ఇస్తూ చేసిన వీడియో వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియాలో లక్షల్లో లైకులు వస్తూ సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా అమలాపురం పట్టణ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ(ట్రాఫిక్ షార్జెంట్) యేసుబాబు ప్రజలను అప్రమత్తం చేస్తూ చేసిన వీడియో సెల్ ఫోన్ డ్రైవర్లకు కనువిప్పు చేస్తుంది... ఈ విషయాన్ని తెలుసుకొని వీడియో చూసి సదర విషయమై ట్రాఫిక్ ఆర్ఎస్సై యేసు బాబుకు దుస్సాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ . ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో వీడియోల ద్వారా, పాటల ద్వారా ప్రజలకు మంచి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అందరి అభిమానం చూరగోనేలాగాచేసి, ఆఫీసర్ల మన్నలు పొందుతూ మంచి ప్రమోషన్లు తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఇజ్రాయిల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేవు శ్రీనివాసరావు, కల్వకులను బాబి,మాచరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందజేత



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతుల యాజమాన్య హక్కులను కాలరాస్తూ గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిచేసి రైతుల హక్కులను కాపాడుతుందని జనసేన నాయకుడు తోట వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సంధిపూడిలో రెవెన్యూ సదస్సు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ ప్రకాష్ బాబు రైతులకు నూతనంగా ప్రభుత్వం అందిస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఆర్ఎస్ఐని సత్కరించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్



**అమలాపురం, టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** సెల్ ఫోన్ డ్రైవింగ్ భావి జీవితాన్ని అంతం చేస్తుంది, ఇంటి వద్ద నీమీద మీ కుటుంబం ఆధారపడి ఉంది అంటూ సందేశం ఇస్తూ సెల్ ఫోన్ డ్రైవింగ్ వల్ల జరుగుతున్న ప్రమాధాలుపై అవగాహన కల్పించే విధంగా వీడియో చేసిన ట్రాఫిక్ ఎస్ఐ యేసుబాబును సత్కరించిన ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, ఛాంబర్ సభ్యులు.ట్రాఫిక్ ఎస్ఐ ఏసుబాబు చేసిన వీడియో చూసిన ప్రజానీకం ఏసుబాబు లాంటి ట్రాఫిక్ ఎస్ఐలు ప్రస్తుత సమాజానికి చాలా అవసరం అని డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం వలన కలిగే నష్టాలను కళ్ళకి కట్టునట్టుగా వీడియో చేసి అవగాహన కలిగించిన ఏసుబాబుకి లక్షలాది మంది ప్రజలు సామాజిక మధ్యమాలలో అభినందనలు తెలియజేసారు.





# సంక్రాంతికి టోల్ రహిత ప్రయాణాన్ని అనుమతించండి

## కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ సానా సతీష్ బాబు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి వారంలో తాత్కాలికంగా టోల్ రహిత ప్రయాణాన్ని అనుమతించాలని కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు. తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వారంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య లక్షలాది మంది తమ కుటుంబాలను కలుసుకునేందుకు ప్రయాణిస్తారు. ఈ కాలంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల వద్ద పండుగ రద్దీతో పాటు కొనసాగుతున్న రహదారి మరమ్మతుల పనుల కారణంగా తీవ్రమైన ట్రాఫిక్ జాములు ఏర్పడుతున్నాయి. ఈ సంవత్సరం కూడా అదే పరిస్థితి పునరావృతమయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజల సౌలభ్యం, ప్రయాణ భద్రత, నిరవధిక రవాణా నిర్వహణను కేంద్ర బిందువుగా తీసుకుని, బాధ్యత కలిగిన కూటమి ప్రభుత్వం ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ప్రత్యేక మినహాయింపు సౌకర్యాన్ని కల్పించాలని సానా సతీష్ బాబు గడ్కరీకి వివరించారు. ఈ అభ్యర్థనకు అనుకూలంగా కేంద్రం అనుమతి ఇస్తే ప్రజలపై భారం తగ్గించడమే కాకుండా రహదారులపై రవాణా సజావుగా సాగేందుకు దోహద పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాన్ని ప్రథమంగా పరిగణలోకి తీసుకుని తీసుకునే ఇలాంటి నిర్ణయాలు, పండుగ వేళ దేశవ్యాప్తంగా రవాణా వ్యవస్థను సమర్థంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వ బాధ్యతాయుత దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయని సతీష్ బాబు పేర్కొన్నారు. ఈ చర్య ద్వారా సంక్రాంతి ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా సాగి లక్షలాది మంది తెలుగు ప్రజలకు నిజమైన ఉపశమనం కలుగుతుందని కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వద్ద రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# సుబ్రహ్మణ్యేశ్వర ఆరాధనతో ఆధ్యాత్మిక శక్తి పొందొచ్చు

## గోమాతను విశ్వమాతగా ప్రకటించాలి – బ్రహ్మశ్రీ టంగుటూరి ప్రవీణ్ కుమార్ శర్మ ప్రవచనం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధనతో ఆధ్యాత్మిక శక్తిని పొందవచ్చని జగద్గురువులు శృంగేరి భారతీయ తీర్థ స్వామి శిష్యులు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఆగమ శాస్త్ర సుధానిధి బ్రహ్మశ్రీ టంగుటూరి ప్రవీణ్ కుమార్ శర్మ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని శ్రీవల్లీ, దేవసేన సమేత శ్రీ స్వయంభూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో గురువారం కుమార వైభవం అనే అంశంపై బ్రహ్మశ్రీ టంగుటూరి ప్రవీణ్ కుమార్ శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది దంపతులైన శివ, పార్వతుల కుమారుడైన కార్తికేయుని ఆరాధించడం ద్వారా సర్వ కార్యాలు నెరవేర్చు కోవచ్చని, జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధనతో ప్రతి వ్యక్తి తన జీవితంలో మంచి కుటుంబాన్ని ఏర్పరచు కోవచ్చని పరిచారు. ధర్మ స్థాపనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ధర్మాన్ని కాపాడేందుకే నాలుగు వర్ణాలు ఉన్నాయని, గోమాతను విశ్వ మాతగా ప్రకటించాలని, ప్రతి వ్యక్తి తన జీవిత విధానంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకి సమయం కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని పేర్కొన్నారు. అనంతరం పలువురు భక్తుల ధర్మ సందేహాలను నివ ృత్తి చేశారు. టైర్లను ఆరంబానికి ముందుగా స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రసంగం అనంతరం ఆలయ చైర్మన్ గాబు గంగాధర్ దంపతులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆలయ పురోహితులు వేమకోటి సత్యనారాయణ శర్మ, త్రినాధ శర్మ, బ్రహ్మశ్రీ బులుసు అరుణ్ కుమార్ శర్మలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవ స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కేలంగి నూకరాజు, సభ్యులు జీలకర్ర చక్ర కామేశ్వరరావు, మాదేపల్లి మహేష్, జీలకర్ర లక్ష్మణరావు, కోలా దుర్గ, జీలకర్ర త్రిమూర్తులు, గాబు సత్తిబాబు. గ్రామస్తులు గౌతు అర్జుబాబు, జీలకర్ర విష్ణు. బొండాడ సత్యనారాయణమూర్తి, కేలంగి పేర్రాజు, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# క్రైస్తవ పత్రికలను ప్రభుత్వం ఆదుకుని రాయితీలు ఇవ్వాలి

## క్రిస్టియన్ ఎడిటర్స్ ఆంధ్ర తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు ఇజ్రాయిల్ రాజు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర తెలంగాణకాకినాడ రూరల్ మండలం సివైఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 20 క్రైస్తవ వార్తాపత్రికలు పనిచేస్తున్నాయి. ఇవన్నీ భారత ప్రభుత్వంచే గుర్తించబడ్డాయని దురదృష్టవశాత్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవ వార్తాపత్రికల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ సందర్భంలో క్రైస్తవ వార్తాపత్రికలకు ప్రభుత్వ సబ్సిడీలు లేకపోవడం వల్ల తమ వార్తాపత్రికలను నిర్వహిస్తున్న సంపాదకులు తీవ్ర ఇబ్బందులతో ఉన్నారు, అనేక వార్తాపత్రికలు మూతపడ్డాయనిమరికొన్ని క్రైస్తవ నాయకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయి. చాలా పత్రికలు పేలవమైన స్థితిలో ఉన్నాయి. వనరుల కొరత ఉన్నప్పటికీ గొప్ప ఖర్చులతో వార్తాపత్రికలను ముద్రించడం ముద్రణ లోపానికి దారితీస్తుంది. ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వారీగా క్రైస్తవ మైనారిటీ అధికారులు ఎటువంటి సహాయం లేదా ప్రాథమిక సమాచారాన్ని అందించడం లేదు ఎందుకంటే ప్రభుత్వ సమాచారం లేదా అభివృద్ధి సమస్యల గురించి పత్రికలకు సమాచారం ఉండదు. ప్రధానంగా క్రైస్తవ నాయకులు ప్రోటోకాల్ మరియు ప్రోత్సాహకాలను పాటించరు. క్రైస్తవ నాయకుల వ్యవహార శైలిపై కూడా నిరసన వ్యక్తం చేస్తున్నాను.అందువల్ల అనేక కష్టాల్లో ఉన్న క్రైస్తవ వార్తాపత్రికలకు మద్దతుగా గౌరవ వేతనం ప్రకటించాలని మేము తక్షణమే అభ్యర్థిస్తున్నాము. క్రైస్తవ వార్తాపత్రికలు మరియు న్యాయం యొక్క అడ్డంకులపై తక్షణ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



# నేడు సావిత్రిబాయి పూలే జయంతి

**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి క ృషి చేసిన జ్యోతీరావ్ పూలే సతీమణి సావిత్రిబాయి పూలే. కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది సావిత్రిబాయి. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలా మంది పండిత మేధావులు అందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఇటువంటి మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం బీసీ కాలనీలో మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల వద్ద ఆమె విగ్రహం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించ నున్నారు. ఈ జయంతి కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. శంఖవరం మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షుడు ధారా వెంకటరమణ ఎంతో సామాజిక బాధ్యతతో తన సొంత సొమ్ములు సుమారు రూ. 1,50,000 లను వెచ్చించి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని గత ఏడాది ఏర్పాటు చేయించారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి : సీఐటీయూ



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104లో ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాలో సీఐటీయూ కార్యాలయంలో సిఐటియూ పోలవరం జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు సీసం సురేష్ ఆధ్వర్యంలో అనుబంద సంఘాల అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తుంది అని. ఉద్యోగులకు సమస్యలు పెరిగిపోయాయి అని. ఎన్ని సార్లు యాజమాన్యం ని కలిసి సమస్య లు పరిస్కారం కోసం ప్రయత్నం చేసినా ఫలించలేదు అని తీవ్రంగా ఖండించారు.. కావున తప్పని పరిస్థితి ల్లో 104 ఉద్యోగులు అందరూ కూడా రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. డిసెంబర్ 19వ తేదీనుండి జనవరి 2026 6వ తేదీ వరకు ముందస్తు నోటీసు జారీ చేసి వివిధ రూపాల్లో మా నిరసన కార్యక్రమాలు చేస్తూ వున్నాము అని. మా సమస్యలు పరిస్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలియజేసారు..ఈ నిరసన కార్యక్రమాలు లో భాగం గా జిల్లా సీఐటీయూ కార్యాలయం లో అన్నీ సీఐటీయూ అనుబంధ సంఘాల తో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. సీసం సురేష్ మాట్లాడుతూ భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలి అని, దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చెయ్యాలి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ మాట్లాడుతూ తొలగించిన క్యాజువల్ లీవ్ లు పునారిద్దరించాలి అన్ని ప్రభుత్వ సెలవు 104 కి కూడా వర్తింప చెయ్యాలి అని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఉద్యగుల అసోసియేషన్ నాయకురాలు మానె జయ మాట్లాడుతూ తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలి. ఇప్పుడున్న పూల్ విధానం సరి అయింది కాదు కావున పునరాలోచన చెయ్యాలని అన్నారు. కోశాధికారి వర ప్రసాద్ మాట్లాడుతు 104 లొ పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు కి చర్యలు తీసుకోవాలి. అదే విదంగా 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జీవో నెం.7 ప్రకారం 18,500 వేతనాలు ప్రభుత్వం సవరించాలి అని తెలియచేసారు ఐద్వా జిల్లా నాయకురాలు ,మాజీ జడ్పీటీసీ పర్సన్ ముర్రం రంగమ్మ మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యలు మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చెయ్యాలి లేకపోతే ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో 104 ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ మరియు 108 వాహన నాయకులు సురేష్ , డివిజన్ లీడర్ అల్లి మనోహర్, రవ్వ శశి ప్రకాష్ ఇతరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి జెకెసి చైర్మన్ జమాలాఖాన్ ఆర్థిక సహాయం



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలంలోని పెదశీతనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని బుర్రాయిగుడెం గ్రామానికి చెందిన శ్యామల రాజయ్య అనే గిరిజన వ్యక్తి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతిచెందినాడు. బాధిత కుటుంబానికి జె.కె.సి ట్రస్ట్ చైర్మెన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు యండి జమాల్ ఖాన్ శుక్రవారం 3000/- రూపాయల నగదు. 20 కేజీ బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సబ్యులు పసుపులేటి సాల్మన్రాజు, జాఫర్, యండి రియాజ్, ట్రస్ట్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నో 'టీ', నో 'కాఫీ'... చిరు వ్యాపారుల షాకింగ్ నిర్ణయం!




అవును... జీఎస్టీ పై దేశంలో విపరీతమైన చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బడ్డీ కొట్టులకు, కాయగూరల బండ్లకు, టీ షాపులకు జీఎస్టీ నోటీసులు వస్తున్నాయని చెబుతున్నారు! తాజాగా బెంగళూరులో కూరగాయల వ్యాపారి శంకర్ గౌడ్ కు నాలుగేళ్లలో రూ.1.63 కోట్ల టర్నోవర్ ఆధారంగా రూ.29 లక్షలకు జీఎస్టీ నోటీసు వచ్చిన సంగతి తెలిసిందే! దీంతో ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది. ఈ దెబ్బతో యూపీఐ పేమెంట్లకు శంకర్ గౌడ స్వస్తి చెప్పారు. ఈ సమయంలో... కరా?టక రాష్ట్రంలోని చిరు వ్యాపారులు అంతా ఒక్కతాటిపైకి వచ్చారు. వినూత్న నిరసన చేపట్టారు. అవును... జీఎస్టీ పై దేశంలో విపరీతమైన చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బడ్డీ కొట్టులకు, కాయగూరల బండ్లకు, టీ షాపులకు జీఎస్టీ నోటీసులు వస్తున్నాయని చెబుతున్నారు! ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలోని చిరు వ్యాపారులు వినూత్న నిరసనను చేపట్టారు. ఇందులో భాగంగా... రాష్ట్రవ్యాప్తంగా బేకరీల్లో టీ, కాఫీ, పాల విక్రయాలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... ఈరోజు తామంతా బ్లాక్ బ్యాండ్స్ ను ధరించామని.. ఈ క్రమంలో ఏ బేకరీలోనూ పాల విక్రయాలు జరపడం లేదని.. నిరసనకు గుర్తుగా బ్లాక్ టీ మాత్రమే అమ్ముతున్నామని కార్మిక హక్కుల కార్యకర్త రవిశెట్టి అన్నారు. అయితే... ప్రస్తుతానికి మిగతా వ్యాపార కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. తమ అసమ్మతి తెలియజేసేలా ట్రేడర్లు బ్లాక్ టీ, బ్లాక్ కాఫీని మాత్రమే అమ్ముతున్నరని.. జీఎస్టీ విభాగం నోటీసులను వెనక్కి తీసుకోకపోతే.. తమ ఆందోళనలను ఉద్ధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో భాగంగా యూపీఐ చెల్లింపులను పూర్తిగా నిలిపివేసి "క్యాష్ ఓన్లీ" విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా... జులై 25న బెంగళూరులో భారీ ర్యాలీ ప్లాన్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఇరు వ్యాపారుల ప్రతినిధులతో చర్చించేందుకు సీఎం సిద్దరామయ్య వారిని ఇంటికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం చినికి చినికి గాలివాన కాకముందే ఈ విషయంపై ఓ క్లారిటీకి రావాలని రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా... 2021 నుంచి 2024 ఆర్థిక సంవత్సరాల మధ్య జరిగిన యూపీఐ, డిజిటల్ పేమెంట్స్ ఆధారంగా జీఎస్టీ విభాగం డ్రైవ్ చేపడుతోంది. ఇందులో భాగంగా... రూ.20 లక్షలు (సేవలు), రూ.40 లక్షలు (వస్తువులు) దాటిన ఆన్ లైన్ చెల్లింపులకు సంబంధించిన వ్యాపారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో... చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కరెంటు షాక్ కొట్టదు.. ఎందుకో తెలుసా?



కొత్త సంవత్సరంలో కరెంటు చార్జీల షాకుల నుంచి కూటమి ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సుమారు రూ.4,497 కోట్ల విద్యుత్ చార్జీలను తగ్గించేందుకు నిర్ణయించింది. ట్రూడౌన్ కింద ఈ మొత్తం భరించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ మేరకు విద్యుత్తు సంస్థలకు లేఖ రాసింది. గత ఏడాది సెప్టెంబరు నెలలో రూ.923 కోట్ల రూపాయలను ప్రభుత్వం తగ్గించింది. తాజాగా మళ్లీ తగ్గించడంతో విద్యుత్ చార్జీలు తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెరుగైన పర్యవేక్షణతో విద్యుత్ వ్యవస్థ గాడిన పడిందని, ఈ కారణంగానే విద్యుత్ చార్జీలు తగ్గుతున్నాయని కూటమి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వం పీపీఏల రద్దు చేయడం వల్ల విద్యుత్ సరఫరా వ్యవస్థను నాశనం అయిందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక విద్యుత్ సరఫరా, విద్యుత్ కొనుగోళ్లలో పొదుపు పాటించడం వల్ల చార్జీలు తగ్గుతున్నాయని చెబుతున్నారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ఎడాపెడా పెంచేసి ప్రజలపై భారీగా ఆర్థిక భారాన్ని మోపితే, ముఖ్యమంత్రి చంద్రబాబు నష్టాలను అధిగమించడంతో ప్రజలకు విద్యుత్ చార్జిల భారం నుంచి ఉపశమనం కల్పిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటివరకు ట్రూ అప్ చార్జిల రూపంలో ఎప్పుడో వినియోగించిన కరెంటుకు బిల్లులను చెల్లించిన వినియోగదారులు ఇక నుంచి ఆ మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేదని అంటున్నారు. దీంతో ఈ ఏడాది విద్యుత్ చార్జీలు భారీగా తగ్గనున్నాయని చెబుతున్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయడం వల్లే ప్రజలకు మేలు కలిగిందని అంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గిందని వివరిస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయి కూడా కరెంటు భారాన్ని మోపకుండానే ఒక్కో యూనిట్ పై 13 పైసలు చొప్పున తగ్గించినట్లు టీడీపీ కూటమి నేతలు చెబుతున్నారు. ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) 2019-20 నుంచి 2023-24 వరకు వినియోగదారులు వినియోగించిన విద్యుత్ కు సంబంధించిన ట్రూఅప్ పై ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం మూడు డిస్కంలు విద్యుత్ సరఫరాకు అయిన ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసం రూ.12,771 కోట్లుగా పేర్కొన్నాయి. ఈ మొత్తంలో రూ.8,274 కోట్లను ఏపీఈఆర్సీ అనుమతించలేదు. ఇందులో క్యారీయింగ్ కాస్ట్ రూ.4,149 కోట్లు. ఇతర ఖర్చులు, బిల్ డిస్కౌంటింగ్, బ్యాడ్ డెట్స్, షార్ట్ టర్మ్ రుణాలు వంటివి ఉన్నాయి. ఏపీఈఆర్సీ తిరస్కరించిన మొత్తం తర్వాత నికర ట్రూ అప్ రూ.5,933 కోట్లకు దిగ్గింది. దీనిలో గతంలో తగ్గించిన రూ.1,435 కోట్లను కూడా తగ్గించిన తర్వాత నికర మొత్తం రూ.4,497 కోట్లుగా తేలింది. ఈ నికర మొత్తాన్ని తానే భరిస్తానని ప్రభుత్వం లేఖ రాయడంతో ఆ మేరకు కరెంటు బిల్లులు తగ్గే అవకాశం ఉందని అంటున్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం, షాడో సీఎం ఎటువెళ్లారు? వైసీపీ సూటి ప్రశ్నలు



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పర్యటనలపై వైసీపీ తీవ్రస్థాయిలో మండిపడుతోంది. నూతన సంవత్సరం సందర్భంగా వేడుక చేసుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేశ్ రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్లడాన్ని వైసీపీ ప్రశ్నిస్తోంది. ముఖ్యమంత్రి కుటుంబం వ్యక్తిగత పర్యటనను రహస్యంగా ఎందుకు ఉంచారో తెలియజేయాలని నిలదీస్తోంది. ఈ విషయమై గురువారం వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు మీడియా మాట్లాడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తగా, శుక్రవారం ఆ పార్టీ అధికారిక ట్విటర్ ఖాతాలో మంత్రి లోకేశ్ ను ఉద్దేశిస్తూ ఒక ట్వీట్ చేసింది. ఇందులో లోకేశ్ ను సకల శాఖల విఛిన్నే మంత్రిగా వైసీపీ విమర్శించడంపై రాజకీయంగా చర్చ జరుగుతోంది. నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబంతో సహా విదేశీ పర్యటనకు వెళ్లారని ప్రచారం జరుగుతోంది. దీనిని వైసీపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ముఖ్యమంత్రి కుటుంబం ఎక్కడికి వెళుతుందో కనీస సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు అంతా రాజధానిలో లేకుండా వెళ్లిపోవడం ఏంటని వైసీపీ ప్రశ్నిస్తోంది. ఇదే సమయంలో మంత్రి లోకేశ్ ను షాడో సీఎం అంటూ మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఆరోపిస్తూ రాజకీయ దుమారానికి తెరతీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రహస్యంగా విదేశీ పర్యటనకు వెళ్లారనే అంశాన్ని హైలెట్ చేయడంతోపాటు మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తున్నారని చెప్పేందుకు వైసీపీ ఈ ఎపిసోడ్ ను వాడుకుంటోందని అంటున్నారు. తన జీవితం తెరిచిన పుస్తకం అంటూ ప్రకటనలు ఇచ్చే సీఎం చంద్రబాబు ఎటు వెళ్లారో చెప్పకపోవడం ఏంటని వైసీపీ ప్రశ్నించడం ఆసక్తికర చర్చకు దారితీస్తోందని అంటున్నారు. చంద్రబాబు పర్యటనపై తమకు అభ్యంతరాలు లేవంటూనే వైసీపీ పలు ప్రశ్నలు సంధిస్తోంది. చంద్రబాబు అధికారికంగా వెళ్లారా? వ్యక్తిగతంగా వెళ్లారా? సీఎం ఎక్కడున్నారు? ముఖ్యమంత్రి ఏ ప్రదేశానికి అయినా వెళ్లొచ్చు? ఈ విషయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని విడిచి వెళ్లేటప్పుడు ఎటు వెళుతున్నది? జీఏడీకి తెలియజేయాలని వైసీపీ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు అన్నారు. మీడియాలో చంద్రబాబు పర్యటనపై రకరకాల ప్రచారం జరుగుతోందని అన్నారు. చంద్రబాబు విమానం దారి మళ్లిందని పలు రకాల ప్రచారం జరుగుతోందని, ఆయన అనధికారికంగా సింగపూర్ వెళ్లారని సుధాకర్ బాబు ఆరోపించారు. చంద్రబాబు పదేపదే సింగపూర్ ఎందుకు వెళుతున్నారని ప్రశ్నించారు. ఆయన నాలుగు దశాబ్దాల శ్రమ సింగపూర్ లోనే ఉందని తమకు అనుమానం ఉందన్నారు. లండన్ వెళ్లాలని అనుకున్న చంద్రబాబు సింగపూర్ వెళ్లారని వైసీపీ నేత తెలిపారు. ఇక మంత్రి లోకేశ్ ను విమర్శిస్తూ శుక్రవారం చేసిన పోస్టులో 'సకల శాఖ విచ్ఛిన్న మంత్రి నారా లోకేశ్ ఏ దేశంలో ఉన్నారు?' కింద కామెంట్ చేయండి అంటూ తన కార్యకర్తలకు పిలుపునిచ్చింది. దీనిపై వైసీపీ అభిమానులు, కార్యకర్తలు తమకు తోచినట్లు కామెంట్లు చేస్తుండగా, టీడీపీ కార్యకర్తలు సైతం ఆ పోస్టుపై ఘాటుగా స్పందిస్తున్నారు. వైసీపీ నేత జగన్ రెడ్డి బెంగళూరు ఎందుకు వెళుతున్నారంటూ కొందరు నిలదీస్తున్నారు. ఇలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విదేశీ పర్యటనను టార్గెట్ చేస్తూ వైసీపీ విమర్శలు ఎక్కుపెట్టడం రాజకీయంగా తీవ్ర చర్చకు తెరలేపిందని అంటున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
శనివారం, 03 జనవరి 2026
www.viswamvoice.com





### రైతులకు మెరుగైన సేవలు అందించడానికి

# ప్రభుత్వం కృషి చేస్తుంది

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం రాజవోలు గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకువస్తుందని, ఇప్పటివరకు భూ యజమాని యొక్క హక్కులని సరిగా నిర్ధారించకపోవడం హద్దులు నిర్ణయించడంలో చిన్న చిన్న తగాదాలు జరగడం వలన గ్రామాల్లో విభేదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. కొత్త సర్వే చేసి ఆ సర్వే ప్రకారం ఎవరి నిర్దేశిత భూమి వారికి అందే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అధునాతన యంత్రాలతో సర్వే చేస్తున్నారని,



సర్వే పూర్తయిన వెంటనే ప్రతి రైతుకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న పట్టాదారు పుస్తకాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం జారీ చేస్తున్న పాస్ పుస్తకాలకు తేడా గమనించాలని, గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బొమ్మలతో పాస్ పుస్తకాలు జారీ చేయడంతో పాటు మన భూమిపై మనకి హక్కు లేకుండా ఒక చట్టాన్ని కూడా చేశారని జగన్మోహన్ రెడ్డికి ఫోటోల పిచ్చి, పేర్ల పిచ్చి, రంగులు పిచ్చి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేసి మీ భూమిపై మీకు పూర్తి హక్కు కల్పించిందని, ఇప్పుడు జారీ చేసే పాస్ పుస్తకాలపై ప్రభుత్వం యొక్క రాజముద్ర ఉంటుందని మరియు రైతు యొక్క ఫోటోతో పాటు అతని యొక్క భూమి వివరాలు ఉంటాయని తెలిపారు. రాజవోలు, బొమ్మూరు, హుకుంపేట గ్రామాలకు సంబంధించి రైతులకు 1086 పట్టాదారు పాస్ పుస్తకాలు రావాల్సి ఉందని, ఇప్పుడు 763 వచ్చాయని చిన్నచిన్న తప్పిదాలు సరిచేసి మిగిలినవి కూడా ఏ విధమైన ఖర్చు లేకుండా రైతులకు అందించడం జరుగుతుందని గోరంట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, నిమ్మలపూడి రామకృష్ణ, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, వల్లూరి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, చాపల వెంకటరావు, ఇతర అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

### జేపీసీ మండల కాపు అధ్యక్షుడిగా

# గుండుబోగుల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గుండు బోగుల శ్రీనివాస్ ను సీతానగరం మండల జేపీసీ కాపు సామాజిక వర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని జేపీసీ రాష్ట్ర కాపు చైర్మన్ అమ్ము శ్రీనివాస్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాపు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కాపు,కాపు ఉపకులాల అభివ ృద్ధికి పాటుపడతానని అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు గుండుబోగుల తెలిపారు. మండల ప్రజలు ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. సీతానగరం మండల కేంద్రం నందు జేపీసీ ఆఫీస్ ఉందని అన్నారు. తన ద ృష్టికి వచ్చిన కాపు,కాపు ఉపకులాల సమస్యలపై న్యాయం జరిగేంత వరకూ పోరాడుతానని అన్నారు. పెద్ద సమస్యలు అయితే రాష్ట్ర చైర్మన్ అమ్ము శ్రీనివాస్ నాయుడు ద ృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి నిరంతర క ృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. మండల ప్రజలు సంప్రదించేందుకు 9885236622 గల ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చునని శ్రీనివాస్ తెలియజేశారు. మండలంలో కాపు,కాపు ఉపకులాల వారందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాపుల రిజర్వేషన్ల కోసం,కాపుల అభ్యున్నతి కోసం, రాజకీయాల మనుగడ కోసం అందరం కలిసికట్టుగా పోరాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని అన్ని సామాజిక వర్గాల మాదిరిగానే మనం కూడా అందరం కలిసికట్టుగా ఉండాలని అన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి.. కాలుష్యాన్ని తగ్గించాలి..

### సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం జిల్లా ఉదయం స్థానిక ఏపీ పేపర్ మిల్స్ నందు"పర్యావరణ పరిరక్షణ చట్టం 1986"పై న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలి అని కాలుష్యాన్ని తగ్గించాలని కాలుష్యం వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం పై అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ, ఎలాంటి న్యాయ సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ పేపర్ మిల్స్ వైస్ ప్రెసిడెంట్, ఏపీ పేపర్ మిల్స్ యాజమాన్యం, ఎపి పేపర్ మిల్స్ కార్మికులు, లీగల్ అయిడ్ కౌన్సిల్స్ మరియు పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కును అందించిన

# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన బమ్మిరెడ్డి వెంకటరామారావు వైద్య సహాయం నిమిత్తం రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను సంప్రదించగా తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధులు ద్వారా బమ్మిరెడ్డి వెంకట రామారావుకు రూ.1,10, 282/ల ఎల్ఓసి అందించడం జరిగింది.

### గాడాల సంక్రాంతి సంబరాల్లో

# రాష్ట్రస్థాయి ఎడ్లబళ్ళ పరుగులు పోటీలు

### – తెలుగు సంస్కృతి దశదిశల వ్యాపింప చేయాలి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** గాడాలలో తెలుగువారి సంక్రాంతి సంస్క ృతి సంప్రదాయాన్ని రానున్న భావితరాలకు చాటి చెప్పేలా రాష్ట్రస్థాయి ఎడ్లబళ్ళ పరుగులు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్డిఆర్ వెంచర్స్ అధినేత శనివారపు ధనరాజు అన్నారు. శుక్రవారం గాడాల ఎస్డిఆర్ వెంచర్స్లో ధనరాజు మాట్లాడుతూ భావితరాలకు తెలుగువారి సంక్రాంతి సంస్క ృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ, మన సంక్రాంతి ఖ్యాతిని దశదిశల వ్యాపింప చేయడానికి ఈనెల నాలుగో తేదీ ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాల రైతులతో రాష్ట్రస్థాయి ఎడ్లబళ్ళ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల రైతులు పాల్గొనవచ్చు అన్నారు. నాలుగవ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభించే ఎడ్లబళ్ళ పరుగు పోటీల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో సుమారు 80 ఎడ్లబళ్ళ పోటీలలో ఉంటాయన్నారు. సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి బజాజ్ పల్సర్ బైక్ 125 సిసి, ద్వితీయ బహుమతి 40 వేల రూపాయలు, త ృతీయ బహుమతి 30 వేల రూపాయలు, అదేవిధంగా జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి టీవీఎస్ స్పోర్ట్ 100 సిసి, ద్వితీయ బహుమతి 30 వేల రూపాయలు, త ృతీయ బహుమతి 20 వేల నగదు అందిస్తామన్నారు. సీనియర్స్ విభాగంలో 150 మీటర్లు, జూనియర్స్ విభాగంలో 100 మీటర్లు ఎడ్లబళ్ళ పరుగుల పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి సినీ యాంకర్ రవి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి గాడాల గ్రామస్తులు, రైతులు పోలీస్ సిబ్బంది సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, గంగిశెట్టి సోమేశ్వరరావు, జక్కంపూడి సత్యనారాయణ, వేములూరి కాపు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పండ్లు, కేకులు బిస్కెట్స్ పంపిణీ





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక క్వారీమార్కెట్ సమీపంలో స్లమ్ ఏరియాలో గల పేద ప్రజలకు నూతన సంవత్సర సందర్భంగా బ్రైట్ స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో పండ్లు కేకులు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరాన్ని పేద ప్రజల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ నూతన సంవత్సరం వాళ్ల జీవితాల్లో వెలుగుని తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోలమూరి కోటిబాబు చేతుల మీదుగా ఆ ప్రాంతపు పేద ప్రజలకు పిల్లలకు పండ్లు, కేకులు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

### బాలాజీ ప్రసాద్ పాండేకు

# అరుదైన పురస్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మానవ హక్కుల కార్యకర్త, న్యాయ వాది అణగారిన వర్గాల మహిళలు, బాలలు ప్రమాదాల బారిన పడి మరణించిన కుటుంబ సభ్యుల హక్కుల కోసం విశేషంగా కృషి చేసి వారికి న్యాయం జరిగేలా చేసినందుకు 2025వ సంవత్సరానికి బాలాజీ ప్రసాద్ పాండేకు మెరిట్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ వరించింది. పాండే గతంలో వివిధ దేశాల మానవ హక్కుల పరిరక్షణ సంస్థల నుంచి గౌరవ డాక్టరేట్, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమిషన్ అమికస్ క్యూరీగా పనిచేశారు. పాండేకు మెరిట్ సర్టిఫికెట్ రావడం పట్ల పలువురు న్యాయవాదులు సన్నిహితులు స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

### భూములకు భద్రతతో గల

# క్యూఆర్ కోడ్ పాసుపుస్తకాలు : బత్తుల





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతుల భూములకు భద్రతతో గల ప్రభుత్వ క్యూఆర్ కోడ్‌తో ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. శుక్రవారం రాజానగరం మండలంలోని శ్రీరాంపురం, నందరాడ తదితర గ్రామాల్లో ప్రభుత్వం క్యూఆర్ కోడ్‌తో అన్ని వివరాలతో తెలిపే విధంగా నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలను రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రీసర్వే పేరుతో రైతులను పూర్తిగా వంచిందని, రీ సర్వేలోని తప్పులను సరి చేస్తూ రైతుకు భరోసాగా ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా వ్యాప్తంగా 6,688 గ్రామాల్లో సుమారు 21.80 లక్షల నూతన పట్టాదార్ పాసుపుస్తకాలను ఈనెల తొమ్మిదవ తారీకు నాటికి ఆయా గ్రామా సచివాలయాల్లో రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుస్వాగతం, ఎన్డీఏ నాయకులు నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు,మేడిశెట్టి శివరాం, అడ్డాల శ్రీను, యర్రంశెట్టి పోలారావు, ముక్క రాంబాబు, అడపా శ్రీనివాస్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధుల సంక్షేమానికి

# అందరూ బాధ్యతగా సహాయం అందించాలి

### మానవీయ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేసిన అగ్నిమాపక శాఖ సిబ్బంది







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరాన్నీ పురస్కరించుకుని రాజమహేంద్రవరం రూరల్ నామవరం గ్రామంలో మానవీయ ఐక్య సేవ అసోసియేషన్ వృద్ధ ఆశ్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ,రక్షణ వెలోర్ సొసైటీ ఆధ్వర్యంలో చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని 45 మంది అభాగ్యులకు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోన్-2 ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం.కె.స్వామి,జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి సి.హెచ్. మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్ విచ్చేసి "మానవీయ ఐక్య సేవా అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలో నిరాశ్రయులు, వృద్ధుల సంక్షేమానికి తోడ్పడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం అగ్నిమాపక శాఖా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### చౌకధరల దుకాణంలో

# రూ.20కే కేజీ గోధుమపిండి

### పంపిణీ చేసిన జేసి వై.మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా లబ్ధిదారులకు పోషకాహార భద్రతను మరింత బలోపేతం చేయడం, ఆహార వైవిధ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలో జనవరి 2026 మాసం నుంచి ప్రతి రైస్ కార్డుకు 1 కేజీ గోధుమపిండి ప్యాకెట్‌ను కేవలం రూ.20/-కే పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ / కలెక్టర్ (పౌర సరఫరాలు) వై. మేఘా స్వరూప్ తెలిపారు. శుక్రవారం 23వ వార్డు పరిధిలోని చందా సత్రం సచివాలయం వద్ద ఉన్న ఎఫ్‌పీ షాప్ నెం. 0481013 లో నిర్వహించిన గోధుమపిండి పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొని, వినియోగదారు కొనుగోలు చేసిన గోధుమ పిండి అందచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో చౌక ధరల దుకాణం ద్వారా నిత్యవసర సరుకులు కొనుగోలు చేసే వినియోగదారులకు గోధుమ పిండి పథకంలో భాగంగా రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా గోధుమపిండి పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గాను రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని 105 చౌక ధరల దుకాణాల పరిధిలో ఉన్న 83,482 రైస్ కార్డుదారులకు మొత్తం 62.400 మెట్రిక్ టన్నుల గోధుమపిండి కేటాయించబడినట్లు ఆయన తెలిపారు. ఈ నెల నుంచి సంబంధిత రైస్ కార్డుదారు లందరూ ప్రస్తుతం అందజేస్తున్న రేషన్ సరుకులతో పాటు రూ.20/- చెల్లించి 1 కేజీ గోధుమపిండి ప్యాకెట్‌ను పొందవలసిందిగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ పాపారావు , రేషన్ షాప్ డీలర్ రాగోలు సూరిబాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌ను

# కలిసిన స్వర్ణాంధ్ర సభ్యులు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ పి.వి.వి సత్యనారాయణను స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లైన్ డాక్టరు గుబ్బల రాంబాబు,రోటరీ క్లబ్ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ సి.పి రెడ్డి, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, సీనియర్ జర్నలిస్టు ఎన్ రాంబాబుతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సత్యనారాయణతో తనకు మూడు దశాబ్దాలు అనుబంధం ఉందని కాకినాడలో ఉన్నప్పుడు అంబేద్కర్ ఆశయాల కోసం క ృషి చేయడంతో పాటు పేద ప్రజలకు ఉచిత వైద్య సేవ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.దివంగత లోక్సభపతి జీ.ఎం.సీ బాలయోగికి అత్యంత సన్నిహితులుగా సత్యనారాయణ తాను మెలిగి వాళ్ళమని రాంబాబు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్ సత్యనారాయణ కృషి చేయాలని అందుకు స్వచ్ఛంద సేవా సంస్థల నగరవాసులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని రోటరీ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ సి.పి.రెడ్డి సూచించారు. కార్డియాలజీ వార్డుకు కావలసిన ఏసీని అందించడానికి సిపి రెడ్డి ముందుకు వచ్చారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్ అజరపు వాసు, నవీన్, బంటి, గెద్దం శీను తదితరులు ఉన్నారు.

# ఆనంద్ నగర్ స్కూలుకు కంప్యూటర్ ప్రింటరు, ఫ్యాన్లు అందచేత




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక గౌతమ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఆనంద్ నగర్ మున్సిపల్ ప్రైమరీ స్కూలు వారి అభ్యర్థన మేరకు విద్యార్థుల విద్యా సౌలభ్యం నిమిత్తం రూ.63 వేలు విలువ చేసే 5 ఐరన్ ర్యాక్స్,ఆరు సీలింగ్ ఫ్యాన్లు కంప్యూటర్ ప్రింటరును ట్రస్టు ఉపాధ్యక్షులు యియ్యపు మురళీధర్, గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి దేవత సుధాకర్, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ), మండవిల్లి వెంకటరాజు (రాజా), సభ్యుడు శిఖాకొల్లి సీతారామాంజనేయులు చేతుల మీదుగా స్కూలు అసిస్టెంట్ పి.సతీష్ బాబు, ఎస్.శ్రీనులకు అందచేసినట్లు ట్రస్టు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలియచేశారు.



# బ్లాక్ డ్రెస్‌లో అందాల హోయలు..

## శ్రీముఖి బ్యూటిఫుల్ ఫొటోస్!

బుల్లితర బ్యూటీ యాంకర్ శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎప్పుడూ తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానుల మనసుదోచే ఈ చిన్నది తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో నెట్టింట సందడి చేసింది. మరి ఆ ఫొటోలపై మీరు కూడా ఓ లుక్ వేయండి. అందాల ముద్దుగుమ్మ శ్రీ ముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ అమ్మడు సొంతం. తన వాక్ చాతుర్యం, గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని బుల్లితెరపై తన హవా కొనసాగిస్తుంది ఈ అందాల తార. పటాస్ కామెడీ షోతో తెలుగు అభిమానులకు పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. ఈ షోలో తన యాంకరింగ్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అదుర్స్, పటాస్ కామెడీ షోలతో కెరీర్ స్టార్ట్ చేసి, ఇప్పుడు స్టార్ యాంకర్లలో ఒకరిగా కొనసాగుతుంది. అవార్డు ఫంక్షన్స్, మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్స్, అన్నింటిలో హోస్టుగా వ్యవహరిస్తూ, మంచి పాపులారిటీ సంపాదించుకుంటుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ బిగ్ బాస్‌కు వెళ్లి వచ్చిన తర్వాత మరింత పాపులారిటీ సంపాదించుకుంది. బిగ్ బాస్ తర్వాత ఈ బ్యూటీని అవకాశాలు ఎక్కువగా వరించాయి. దీంతో బుల్లితెరపైనే కాకుండా సిల్వర్ స్క్రీన్ పై కూడా సందడి చేసింది ఈ చిన్నది. స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇక ప్రస్తుతం వరసగా షోలు, ఈవెంటన్స్‌తో ఫుల్ బిజీగా గడిపేస్తున్న ఈ ముద్దుగుమ్మ ఏ కాస్త సమయం దొరికినా సరే సోషల్ మీడియాలో హంగామా చేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో అందరినీ ఆకట్టుకుంది.

సినీ వాయిస్ CINEMA

# సింగిల్ బ్యూటీ సైలెంట్ అయ్యిందే..

## ఆఫర్స్ కోసం ఎదురుచూస్తున్న కేతిక శర్మ



హాట్ బ్యూటీ కేతిక శర్మ.. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. హాట్ బ్యూటీ కేతిక శర్మ.. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్‌తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత శ్రీ విష? హీరోగా నటించిన సింగిల్ అనే సినిమాలో మెప్పించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కేతిక తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమా హిట్ అయినా కూడా ఈ చిన్నదానికి అనుకుంతా ఆఫర్స్ రావడం లేదు. మొన్నామధ్య సో స్పెషల్ సాంగ్ కూడా చేసింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రెగ్యులర్‌గా క్రేజీ ఫోటోలు, హాట్ హాట్ పిక్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక తన అందాలతో కుర్రాళ్లకు మత్తెక్కిస్తోంది ఈ ముద్దుగుమ్మ. కేతిక క్రేజీ ఫోటోలపై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

క్రీడా వాయిస్

# బంగ్లా గడ్డపై టీమిండియా దండయాత్ర..

## సెప్టెంబర్‌లో 6 మ్యాచ్‌ల సమరం



సోషల్ మీడియాలో బంగ్లాదేశీ ఆటగాళ్లను బహిష్కరించాలనే డిమాండ్ వినిపిస్తున్న తరుణంలో, షారుఖ్ ఖాన్ జట్టు భారీ ధర చెల్లించడంపై రాజకీయ ప్రముఖులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, బంగ్లాదేశ్ ఆటగాళ్లపై ఎలాంటి నిషేధం లేదని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రస్తుతం భారత క్రికెట్ ప్రపంచంలో ఒకవైపు ఐపీఎల్ 2026 సందడి నెలకొంటే, మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్ హీట్ పుట్టిస్తోంది. ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు గత ఏడాది కాలంగా అంతంతమాత్రంగానే ఉన్న తరుణంలో, టీమిండియా బంగ్లాదేశ్ పర్యటన ఖరారు కావడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. జనవరి 2న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు విడుదల చేసిన 2026 క్యాలెండర్ ప్రకారం, సెప్టెంబర్ నెలలో ఇరు జట్ల మధ్య హోరాహోరీ సమరం జరగనుంది.

### సెప్టెంబర్‌లో షెడ్యూల్ ఇదే

బంగ్లాదేశ్ బోర్డు ప్రకటించిన వివరాల ప్రకారం, భారత జట్టు సెప్టెంబర్ మొదటి వారంలోనే బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టనుంది. ఈ పర్యటనలో భాగంగా మొత్తం 3 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.

**వన్డే సిరీస్:** సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో జరుగుతుంది. టీ20 సిరీస్: సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జరగబోయే ముఖ్యమైన ఐసీసీ టోర్నీలకు ముందు ఈ వైట్ బాల్ సిరీస్ భారత్‌కు ఒక మంచి ప్రాక్టీస్‌లా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు ఐపీఎల్ 2026 వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ ఏకంగా రూ.9.2 కోట్లకు కొనుగోలు చేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెను వివాదానికి దారితీసింది. సోషల్ మీడియాలో బంగ్లాదేశీ ఆటగాళ్లను బహిష్కరించాలనే డిమాండ్ వినిపిస్తున్న తరుణంలో, షారుఖ్ ఖాన్ జట్టు భారీ ధర చెల్లించడంపై రాజకీయ ప్రముఖులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, బంగ్లాదేశ్ ఆటగాళ్లపై ఎలాంటి నిషేధం లేదని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ ఉద్రిక్తతల మధ్య టీమిండియా అక్కడికి వెళ్లడం అంటే పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. భారత జట్టు చివరిసారిగా 2022-23లో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్ళినప్పుడు వన్డే సిరీస్‌ను 2-1తో కోల్పోయింది. అప్పట్లో మెహిదీ హసన్ మీరాజ్ వీరోచిత పోరాటంతో భారత్‌కు షాక్ ఇచ్చాడు. ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని రోహిత్ సేన పట్టుదలతో ఉంది. అయితే బంగ్లా గడ్డపై ఓవరాల్ రికార్డు చూస్తే భారత్‌దే పైచేయి. అక్కడ ఆడిన 25 వన్డేల్లో భారత్ 18 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. గతంలో అక్కడ భారత్ ఆధిపత్యం చలాయించినప్పటికీ, ఇటీవల బంగ్లాదేశ్ తన సొంత గడ్డపై బలమైన జట్టుగా ఎదిగింది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వివాదాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న బాయ్ కాట్ ప్రచారాల వల్ల ఈ సిరీస్‌కు భద్రత అతిపెద్ద సవాలుగా మారనుంది. గత ఏడాది కాలంగా ఇరు దేశాల క్రికెట్ అభిమానుల మధ్య సోషల్ మీడియా వార్ తారాస్థాయికి చేరింది. ఇలాంటి సమయంలో మ్యాచ్‌లు జరిగితే స్టేడియంలో వాతావరణం ఎలా ఉంటుందోనని క్రీడా పండితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ 6 మ్యాచ్‌ల పర్యటనలో భారత్ తన సత్తా చాటుతుందా లేదా బంగ్లాదేశ్ మళ్ళీ షాక్ ఇస్తుందా అన్నది వేచి చూడాలి.

# గిల్ ఈజ్ బ్యాక్.. బౌలర్లకు ఇక చుక్కలే..

## గాయం గతం..బ్యాటింగ్ ఇక నిరంతరం



టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మళ్ళీ మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. గత కొంతకాలంగా గాయంతో సతమతమవుతున్న గిల్, ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించి కివీస్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు తన ఫామ్‌ను నిరూపించుకోవాలని చూస్తున్నాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మళ్ళీ మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. గత కొంతకాలంగా గాయంతో సతమతమవుతున్న గిల్, ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించి కివీస్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు తన ఫామ్‌ను నిరూపించుకోవాలని చూస్తున్నాడు. కేవలం గిల్ మాత్రమే కాదు, పంజాబ్ ఎక్స్‌ప్రెస్ అర్ష్‌దీప్ సింగ్ కూడా దేశవాళీ క్రికెట్ ద్వారా ప్రాక్టీస్ మొదలుపెట్టబోతున్నాడు. ఫిబ్రవరిలో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో గిల్ పునరాగమనం భారత జట్టుకు అత్యంత కీలకం కానుంది. సౌతాఫ్రికా పర్యటనలో గాయం కారణంగా వన్డే సిరీస్‌కు దూరమైన గిల్, టీ20 సిరీస్‌లో మెరిసినా మళ్ళీ కాలి గాయంతో చివరి రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే ఇప్పుడు గాయం నుంచి పూర్తిగా కోలుకున్న గిల్, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా దేశవాళీ టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీ?లో తలపడాలని నిర?యించుకున్నాడు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌లో గిల్ కెప్టెన్‌గా లేదా కీలక ఆటగాడిగా వ్యవహరించే అవకాశం ఉండటంతో, ఈ ప్రాక్టీస్ అతనికి ఎంతో అవసరం. తాజా నివేదికల ప్రకారం గిల్ తన సొంత జట్టు పంజాబ్ తరపున విజయ్ హజారే ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడనున్నాడు. జనవరి 3న సిక్కింతో జరిగే మ్యాచ్‌తో గిల్ తన ప్రస్థానాన్ని ప్రారంభిస్తాడు. ఆ తర్వాత జనవరి 6న గోవాతో జరిగే రెండో మ్యాచ్‌లోనూ బరిలోకి దిగుతాడు. ఈ రెండు మ్యాచ్‌లు జైపూర్ వేదికగా జరగనున్నాయి. వన్డే సిరీస్ కోసం భారత జట్టు సభ్యులంతా జనవరి 7న ఒకచోట చేరాల్సి ఉన్నందున, గిల్ మూడో మ్యాచ్‌కు అందుబాటులో ఉండడు. గిల్ ఇప్పటికే తన ఇంటి వద్ద, పంజాబ్ టీమ్ సభ్యులతో కలిసి నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గిల్‌తో పాటు ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా పంజాబ్ తరపున ఈ రెండు మ్యాచ్‌లలో ఆడే అవకాశం ఉంది. కివీస్‌తో వన్డే సిరీస్‌కు అర్ష్‌దీప్ ఎంపికయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే, అతడు వరుసగా టీ20 సిరీస్, ఫిబ్రవరిలో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సెలక్టర్లు అతనికి వన్డే సిరీస్ నుంచి విశ్రాంతినిస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ అర్ష్‌దీప్ విజయ్ హజారే ట్రోఫీలో రాణిస్తే, అతన్ని వన్డే జట్టులోకి తీసుకోవడం దాదాపు ఖాయం.

### భారత్-న్యూజిలాండ్ సిరీస్ షెడ్యూల్

శనివారం (జనవరి 3) న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ సిరీస్ జనవరి 11 నుంచి ప్రారంభం కానుంది. గిల్ రీఎంట్రీ ఓపెనింగ్ స్థానాన్ని పటిష్టం చేయడమే కాకుండా, జట్టుకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. కెప్టెన్సీ బాధ్యతలు కూడా గిల్ భుజాన ఉండే అవకాశం ఉన్నందున, విజయ్ హజారే ట్రోఫీలో అతను చేసే పరుగులు అతని ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తాయి. భారత క్రికెట్ అభిమానులు తమ ప్రిన్స్ బ్యాటింగ్ విన్యాసాల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com